Regd No. N. 45 / M. 3813

102642

విడిప్రతి ఒక అణా

ప్రతి సోమ, గురువారము వెలువడు జాతీయ పత్రిక
సంపుటము ౧౬
సంచిక ౭౪

గోలకొండ పత్రిక

హైదరాబాదు దక్కన్
ఫా. శ. ౧౩౫౧
వృషసం॥ర
మాఘ శు॥౧౨
గురువారము
౨౯-౧-౧౯౪౨

బర్మాపై ఘోరమైన పోరాటము

ఔంగాలు సముద్రములో రెండు ఓడలు ముంచబడెను

ఆస్ట్రేలియావారి ప్రదేశాలలో జపాను సేనలు దిగుట

బ్రిటను అమెరికాలపై థాయిలాండు యుద్ధప్రకటన

మలయాలో యుద్ధము

మలయాలో యుద్ధమునుగురించి ఈజనవరి ౨౬, ౨౭ వతేదులలో వచ్చినవార్తలవల్ల అందెను లో, పామాణికులు తలచుచుండగా మలయాయందు అన్ని రంగములయందును బ్రిటీషుసేనలు వెనుకకు మరలించబడుచున్నవట, జపాను సేనలు సింగపూరుకు నలువైపులముట్టడించుచున్నవి- మలయా తూర్పుతీరమున యన్హావు, మెర్సింగుల మధ్య క్రొత్తజపానీయ సేనలువచ్చి దిగినవట. ఏరంగమునబట్టినను జపానీయ సేనలబలము హెచ్చుగానున్నదట. జపానీయ సేనలు ఇంకనువచ్చి దిగుచున్నవట- బ్రిటిషుసేనల అగ్రభాగములపై జపానీయ విమానాలదాడులను చాలతీవ్రముగా నున్నవి-

మలయాతూర్పుతీరమున బ్రిటిషుసేనలు మెర్సింగునదివద్ద జపానును సేనలను తాకినతర్వాత ఆనదికిదక్షిణమువకు వెడలిపోయినవి మధ్యరంగమందు బాత్ప్రాంతమందు బ్రిటిషుసేనలు శత్రుసేనలను తాకినతర్వాత వెనుకకు దక్షిణమునకు మరలిపోయినవి పడమటిరంగమందు బాటు పాహాటు ప్రదేశమున (ఇదిమువర్ నదికి దక్షిణమునయున్నది) జపానుసేనలఒత్తిడి ఎక్కువయినది- ఈజపానుసేనలుచేరియున్న చోటులన్నిటిలోను ఇదియే ఇపుడు సింగపూరుకు సమీపతరము-

మువర్ నదీప్రదేశమున తమబలానికిమించిన జపానీయ సేనలను ఎదుర్కొన్న ఒక భారతీయ సైనికదళమునకు సహాయపడుటకై పంపించబడిన ఆస్ట్రేలియా సేన మొదటమొదట జపానీయ సేనలను తరుముగొట్టినను, జనవరి ౧౯వతేదినాటికి జపానీయులు అసేనను బాటుపాహాట్ ప్రదేశమందు ముట్టడించగలిగిరట్లు ఒకవార్త కాని ఆస్ట్రేలియాయుద్ధమంత్రి ఫోర్డుగారు చెప్పినదేమనగా, ఆసేనలు తప్పించుకొనివచ్చినవట.

సింగపూరుకు ౨౨వతారీకునాటి విమానాలదాడులలో ౫౦మంది మరణించిరి, ౧౨౦ మంది గాయపడిరి. ౨౨వ తారీకు ఉదయము కూడ సింగపూరుపైదాడిజరిగెను. బాటుపాహాటుకు ౧౫ మైళ్ల ఈశాన్యముననుండు యాన్గపెన్గపై ౨౨వ తారీకు ఉదయము జపానీయ విమానాలకు బ్రిటిషు విమానాలకును యుద్ధముజరిగెను, సింగపూరు నుండి రాంగమైళ్ళమూలాననుండు లాబిన్ మీదను, ౩౦మైళ్లమూలాననుండు పాలోమీదను బ్రిటిషు విమానాలు ౨౨వతారీకురాత్రి బాంబులను వేసినవి.

బర్మాలో యుద్ధము

బర్మాలో బ్రిటిషువారిసేనలు కాకారేక్ నుండియు, మౌల్మీనునుండియు లేచిపోవుచున్నవి- జనవరి ౨౪వతేదీ ఉదయము రంగూనుపైకి బాంబులు వేయవచ్చినజపానీయ విమానాలలో ౨౧ బ్రిటిషు, అమెరికావారలవిమానాలచే క్రిందకూల్చబడినవి. మరిఅయిదుకూడ క్రిందకూల్చబడియుండవచ్చును, ౧౫ పాడుచేయబడియుండవచ్చును. ఇంతపెద్దవిజయము బ్రిటిషు విమానాలకు బర్మాలో ఇంతకుపూర్వము కలిగియుండలేదు. ౨౫వతేదిన ౭ జపానీయవిమానాలుదాడికై రాగా అవియన్నియు క్రిందకూల్చివేయబడినవి. మొత్తముమీద జపానీయవిమానాలు రంగూనుమీదికి చేరకమునుపే ఈదురదృష్టమువాటికి సంఘటిల్లెను.

చైనాలో యుద్ధము.

చైనాలో మధ్యభాగమందు అక్కడక్కడ చైనాసేనలకు జపానీయసేనలతో భిన్నపోరాటములు జరుగుచున్నవి.

చైనావారివిమానాలు అమెరికా వారి విమానాలతోకలిసి జనవరి ౨౨వతేదిన హైఫాంగు... బాంబులనువేసినవి. ఈవిమానాశ్రయము జపానీయుల వశమున నున్నది. ౨౨వతేదిన కూడచైనా వారివిమానాలు ఇండోచైనాపై దాడిచేసినవి. ఫ్రెంచిప్రభుత్వము ఇదేమి అన్యాయము మాస్కో లాంటిదాడియని చైనీయప్రభుత్వానికి ఆక్షేపణ తెలుపుకొన్నది.

ఈస్టిండీసులో యుద్ధము

ఈయుద్ధమందు డచ్చివారి విమానాలు జపానీయుల సైనికప్రదేశాలమీదను జపానీయనౌకలు ఈస్టిండీసుదీవులమీదను విమానాలదాడులు చేయుటతప్పమరేమియు పోరాటము జరుగుటలేదు. డచ్చివారి బలాంతర్గామియొకటి తాయింగ్ ప్రాంతమందు ౪ జపానీయనౌకలను నీటముంచినది. జపానీయవిమానాలదాడులవల్ల కొద్దినష్టమే కలిగినదట-

ఆస్ట్రేలియావారి భయము

ఆస్ట్రేలియావారి పోషణలోనుండు న్యూగినీదీవిలో రాబౌలులో జపాను సేనలు దిగుచున్నవట రాబౌలుకు ఆగ్నేయదిశగ బూగెయిన్ విల్లీలో కీటావద్దకూడ దిగినవట.

ఆస్ట్రేలియావారు ఇపుడు జపానుసేనలు తమ ఆస్ట్రేలియామీదకే రావచ్చునని భయపడుచున్నారు. ఆస్ట్రేలియామంత్రివర్గము జనవరి ౨౬వతేదీన సమావేశమై విమానాలను ఇతర యుద్ధసామగ్రులను తమకు పంపించవలెనని బ్రిటను అమెరికాకును వెంటనే మొఱపెట్టవలెనని నిశ్చయించినది. ఆస్ట్రేలియాయుద్ధమంత్రి ఫోర్డుగారు జనవరి ౨౭వతేదిరాత్రి బ్రాడ్కాస్టు ఉపన్యాసములో మలయాకు బ్రిటిషు సామ్రాజ్యము విమానాలు చాలినన్ని పంపించబడియుండినచో యుద్ధము ఆస్ట్రేలియావరకు వచ్చేడిదికాదనియు, జపానుయొక్క ఇప్పటివిమానబలము ఆస్ట్రేలియాలోనినగరాలను పరిశ్రమలను నాశనముచేయగలిగిన స్థితిలోనున్నదనియు, మలయా వశమైనతర్వాత జపాను పడమటఖండమునకు, తూర్పున ఆస్ట్రేలియాకును మారవచ్చునియు, జర్మనీపక్షమున చేరిన రాజ్యాలనౌకాబలములలో కొన్ని జపానుబలము చాలగొప్పదనియు పసిఫిక్ యుద్ధంలో బ్రిటిషు పక్షమునోడినచో జపానునౌకలు అట్లాంటిక్ ప్రాంతముమీదకూడ పడగలవనియు హెచ్చరిక చేసిరి.

ఆస్ట్రేలియాప్రధాని కర్టిన్ గారు జనవరి ౨౭వతేదిన పెట్టినవద్ద ఒక ప్రకటనలో అన్నిరంగములలో యుద్ధకార్యములను జరిపించు విధానమును గురించి ఆస్ట్రేలియావారిఅభిప్రాయమును చేయుగా వినుటకు బ్రిటిషుసామ్రాజ్య యుద్ధమంత్రివర్గములో ఆస్ట్రేలియా ప్రభుత్వప్రతినిధిని చేర్చుకొనవలెనని ఆస్ట్రేలియాప్రభుత్వము కోరుచున్నదనియు, పసిఫిక్ ప్రాంతమునకు సంబంధించినదేశాల ప్రతినిధులను సభ్యులుగగల ఒక పసిఫిక్ యుద్ధసమితిని ఏర్పాటుచేసినచో అది ఆప్రాంతపుయుద్ధ సమస్యలను గురించి ఆలోచించుచుండ గలదనియు చెప్పిరి జపానుతో సహకారము చేయు ఆస్ట్రేలియులు మృత్యప్రాయులనిరి, ఆస్ట్రేలియాలో జనులకు అనవసరమైన విషమపరీక్షను తప్పించుటకై ఆస్ట్రేలియాప్రభుత్వము ఆస్ట్రేలియాలో జపాను సేనలుదిగినపుడు యుద్ధముమాననిక విజయముకలుగు వరకు పోరాడుచుందురనిరి.

ఫిలిప్పైనుదీవులలో యుద్ధము

ఫిలిప్పైనుదీవులలో బాటను ద్వీపకల్పమందు జపాను సేనలు అమెరికాసేనల స్థానములను అనేకములను పట్టుకొనినవి. కొన్నిటినుండిమాత్రమే అమెరికా సేనలు ఇంకను అధికముగా నూచిన సింధుశాఖయందును బాటాన్ ద్వీపకల్పపు పడమటితీరమందును ఓగుచుచేయుచున్నవి- అమెరికావారిసేనలు ప్రతిఘటనను మానకుండా ఉన్నవి-

జపానుయుద్ధము ప్రారంభించిన మొదటిరోజున అగు డిసెంబరు ౭ వతేదిన అమెరికావారి హవాయిదీవులలో పెరల్ హార్బరు అను రేవునందు అమెరికావారిసొత్తుకు చాలఘోరనష్టము కలిగెను-దానికికారణమేమి, బాధ్యులెవరు అనుదానిని విచారించుటకై రూజ్వెల్టుగారు సుప్రీంకోర్టు న్యాయమూర్తియగు ఓవెన్ రాబర్ట్సుగారిఅధ్యక్షతన ఒకసమితిని నియోగించిరి- అసమితిహవాయిలో డిసంబరు ౨౨వతేదినుండి జనవరి ౧౦ వతేదినాటివరకు విచారణచేసి బాధ్యతను హవాయినౌకాదళముల నడ్మిరల్ కిమ్మెల్ గారిపైమీదను, కమాండింగు జనరల్ అగు లెఫ్టినెంట్ జనరల్ షార్టుగారిపైమీదను మోపెను. జపానుయుద్ధ మారంభించుటకును ౧౦రోజులకుముందే వాషింగ్టను నగరమునుండి ఈఅధికారులకు జపానుఫిలిప్పైనులపై దాడిచేసెదట్లున్నదని హెచ్చరిక చేయబడినవారలు చేయవలసినఏర్పాట్లనుగురించి శ్రద్ధవహించి యుండలేదు, ఇటువంటిజాగ్రత్తవ్యూహములు ఏవిగాని సరిగానిజపానీయులగూఢచారులకు తెలిసిపోయెను- అదీవిలోవిమానశాఖలో పనిచేసుకొనుచుండిన ఒకరుబలహీనుడు ౧౫౦ మైళ్ళదూరమునుండి ఉత్తరమున డిసంబరు౭వతేదిన ఉదయము ౭గంటలవేళ అనేకవిమానాలు వచ్చుచున్నట్లు తెలియజేయగా లెఫ్టినెంటుహర్షుగారు అవి మిత్రవిమానములని తీర్మానించి ఎట్టిచర్యనుగాని తీసుకొనలేదట- ఈవిధముగా పైచెప్పిన ఇరువురుఅధికారులును విధినిర్వహణమున తప్పినవారలని అసమితి తీర్మానించినది-

క్రొత్తగా జపానుసేనలు దిగినచోట్లు

జపానువారిసేనలు జనవరి ౨౭వతేదిన క్రొత్తగా న్యూబ్రిటనుదీవిపై రాబౌలువద్దను. న్యూఐర్లండుదీవిపై కావియంగువద్దను దిగినవి.

నౌకల పోరాటములు

ఒక బ్రిటిషుయుద్ధనౌకచే జపానీయ జలాంతర్గామియొకటిముంచివేయబడినది. బోర్నియో, సెలిబీస్ దీవులమధ్య అమెరికావారి డిస్ట్రాయరు నౌకలు ఒకనాటిరాత్రి జపానునౌకలపై దెబ్బలు వేయగా ఒకపెద్ద జపాను నౌక ప్రేలిపోయెను, మరొకటిమునిగెను, మూడవది కాలుటమునుపోయెను.

జపాను ఆక్రమించిన రాజ్యాల పరిపాలన

జపానుప్రధాని టోజోగారు జనవరి ౨౨వ తేదిన తమశాసనసభవారికి జపానుఇంతవరకు ఆక్రమించినట్టిరాజ్యాలలో అవలంబించదలచిన పరిపాలనసూత్రములను వివరణచేసిరి- ఫిలిప్పైనుద్వీపప్రాంతమందు ఒక్కొక్క రాజ్యములో యుద్ధమునకుపురిషక్తులను ఆక్రమించు ..... స్వాతంత్ర్యమియబడునట్లుగా ౧-యుద్ధము సాగించుటకు అవసరములైనసామగ్రులు లభించునట్లుచూచుట, ౨-దక్షిణపసిఫిక్ సముద్రదేశాల నుండి శత్రుదేశాలకు ముడిసరుకులు పోకుండ నిషేధించుట, ౩-ఆయాప్రదేశాలయందలి జపానీయ సేనలకు ఆహారపదార్థములు లభించునట్లు చూచుట, (౪) జపానుతో సహకారముచేయుటకై విదేశములను ఆహ్వానించుట అనునవి ఆసూత్రములు,

రష్యాలో యుద్ధము

రష్యాలో స్మోలెన్స్కునకు లెనిన్గ్రాడుకును మధ్యను మైళ్లకొలది విస్తృతమైయున్న యుద్ధరంగమందు రష్యాసేనలు జర్మనులను తరిమికొని పోయి అట్లు ఆయా పటిష్ఠమగు ౧౦౦ మైళ్లదూరాన నిలిచేసినవి- మాస్కోనుండి రీగాకుపోవు రైలుబాటవద్దనుండు రష్యాసేనలు రెఝెవ్ పట్టణమును ముట్టడివేసినవి- కాలినిను రంగమందు వాయవ్యరంగమునందు రష్యాసేనలు ఖోల్ము, టోరోపెట్సు, సెలిజారోవో, ఓస్టాష్కోవ్, ఓలెనినోస్ట్రా ..... యాలోపాపట్టణములను ఆక్రమించినవి- వెలికీలుకి, బోల్షయ పట్టణములుకూడ రష్యావారలవశమైనవి- స్మోలెన్స్కునకుఉత్తరమున రష్యాసేనలు లెనిన్గ్రాడునుండి వితెబ్స్కు దక్షిణమునకు పోవుబాటమీదను మాస్కో వెలికోలూకి ఆను రైల్వేజంక్షనుకు రెండుమైళ్లదూరములోనికి చేరినవి- కాలినినుకు పడమట తొర్జోక్ ప్రాంతమందలి జర్మనులకు రైలు మార్గము తెగిపోయినందువల్ల ఇపుడువారిపరిస్థితి కష్టమైనది, ఇపుడుకొన్ని జర్మనుసేనలు రష్యనులకు ..... గ్రాండు సాక్సొనిండులకు లేని ఎంతవిస్తీర్ణముండునో అంతవిస్తృతగలప్రదేశము రష్యాలోజర్మనుల నుండి పునర్వశీకృతమైనదట-

లిబియాలో యుద్ధము

లిబియాలో మళ్లీపెద్దపోరాటము జరిగే సూచనలున్నవి- జనవరి ౨౧వతేదిన మెర్సాబ్రెగాకుదక్షిణమునుండిబయలుదేరియుండినజర్మనుసేనలు తూర్పుగాప్రయాణమైనవి- అవాటిసాయంకాలానికి బ్రిటిషుసేనలు జెడబియాకు తూర్పునకుపోయినవి- జెడబియాజర్మనులచేతులలో ఆక్రమించబడెను- ఇపుడు జెడబియా, అజ్డబియా, సౌన్నుల మధ్య బ్రిటిషు జర్మనుసేనలకు పోరాటముజరుగుచున్నది- బ్రిటిషు విమానాలు జర్మనుల స్థానాలపై బాంబులను వేయుచునేయున్నవి-

క్రొత్తవార్తలు

జనవరి ౨౮వతేదినాటికి తెలిసినవిశేషాలిఇట తెలుపబడుచున్నవి- మలయాలో ౨౭వతేదినుండి బ్రిటిషుసేనలు మధ్యరంగమందు జపానుసేనల పురోగమనవేగమును అడ్డుకొని నిలుపగలిగినవి గాని, జపానుసేనలపక్షమునే అదృష్టమింకను కనిపించుచున్నది- జపానుసేనలు ఒకస్థానము వెంటనొకస్థానము పట్టుకొనుచు ముందుకుపోవుచునే యున్నవి- సింగపూరుపైవిమానాలదాడులు జరుగుచునేయున్నవి- జపానీయులు ౨౭వతేదినాటికి సింగపూరునుండి ౫౦మైళ్ళదూరమున నుండిరి-

బర్మాలో జనవరి ౨౬వతేదిన బ్రిటిషుసేనలు జపానీయసేనలను మౌల్మీను ప్రాంతములో ముందుకు సాగనీయకుండ చేయగలిగినవి-

బంగాళాఖాతములో రెండు వాణిజ్యనౌకలు శత్రువులచే ముంచివేయబడినవి- ఆనౌకనుండి జీవములతో తప్పించుకొనగల్గినట్టివారలు బర్మాలోవచ్చిచేరినారు-

చైనీయసేనలు ౨౩వతేదిరాత్రి కాంటన్ నగరముండి కౌలూనుపోవురైలుబాటకు తూర్పున తాంగు యిపై దెబ్బవేసి దానినాక్రమించిన అక్కడనుండి కౌలూనుకు పరిహద్దుపైపు పారిపోవుచుండినజపానీయసేనలను తరుముకొనుచుపోయినవి- చైనాలోని హూపే రాష్ట్రపు పశ్చిమభాగమందు చైనీయసేనలు టాన్యాంగునకు పడమటివైపుగాను, ఇచాంగునకు ఈశాన్యమువైపుగాను జపానీయసేనలపై దెబ్బలనువేయుచున్నవి- హూనానురాష్ట్రమందు దక్షిణభాగమున చైనీయులు సిన్యాంగునకు ఉత్తరమున జపానీయసేనలనుకొట్టినవి- పిహన్ క్రైలుబాటను భేదించినవి- యూనానురాష్ట్రమందును, సియాముసరిహద్దునందును చైనీయసేనలుకదలుచున్నవి- చైనావారివిమానాలు ఇండోచైనాలోని హానోయివిమానాశ్రయముపై మరల ౨౮ వతేదిరాత్రి బాంబులనువేసినవి-

డచ్చివారిఈస్టిండీసుదీవులలో కెండారివద్దను, బాలిక్ పాపన్ వద్దను జపానీయసేనలుదిగినవి-డచ్చివారిసేనలు ప్రతిఘటించుచున్నవి- ఈదీవులలోని సైనికప్రాముఖ్యముగల స్థలములపై జపానీయవిమానాలు బాంబులను వేయుచునేయున్నవి- డచ్చివారివిమానాలు బాలిక్ పాపన్ వద్ద జపానీయనౌకలపై బాంబులను వేసినవి-

థాయిలాండు ప్రధాననగరము బంగ్ కాకు సందలిమానాశ్రయముపై బ్రిటిషువిమానాలు ౨౪వతేదిరాత్రి బాంబులువేసి చాలనష్టమునుకలిగించినవట. అందుమీదట థాయిలాండుప్రభుత్వము వారు ౨౫వతేదిన బ్రిటనుతోను, అమెరికాతోను యుద్ధములోనుంటిమని ప్రకటించినారు-

ఫిలిప్పైను దీవులలోలూజాననుండి అమెరికా వారిసేనలు ఎదురుదాడిచేసినవి-

బ్రిటిషు సామ్రాజ్యయుద్ధసమితిలో ఆస్ట్రేలియాప్రతినిధికి అవకాశమీయవలెనని యు ఆస్ట్రేలియావారు ఇంకను ..... కోరలేదనియు ఆస్ట్రేలియాప్రభుత్వము బ్రిటిషుప్రభుత్వముతో ఎప్పుడును కలిసి ఆలోచించు చున్నదని బ్రిటిషుప్రధాని చర్చిలుగారు ఆస్ట్రేలియా హైకమిషనరుకు ..... తెలియజేసినారు-

న్యూజీలాండు ప్రధాని ఫ్రేజరుగారు తమదేశానికి కావలసినయుద్ధసామగ్రిని బ్రిటిషుప్రభుత్వము పంపించుచున్నదని సంతృప్తిని వెల్లడిచ్చినారు-

హైదరాబాదు ..... నుండి బ్రిటిషువారు ..... పోవుచున్నారు

రష్యాలో రెవ్ దావ్ సహా ..... మైళ్ళదూరము ఉండి ఒకపట్టణమును రష్యనులు తిరిగిపట్టుకొనినారు

న్యూగినీలోనే జనస్థానముపై జపానీయుల విమానాలదాడులు ఎక్కువకాగా ఆస్ట్రేలియాసేనలు అక్కడినుండిలేచి కడుకస్థానమునకు చేరుకొన్నవి. రాబౌలులో ౧౦౦౦౦జపానీయసేనదిగి యుండునని అనుకొనుచున్నారు-

అమెరికాఖండమందలి డీరుస్వేరాజ్యము జర్మనీ, జపాను, ఇటలీరాజ్యములతో మైత్రిని విచ్ఛేదము చేసుకొనినట్లు జనవరి ౨౫వతేదిన ప్రకటించినది-

మెకాసర్ సముద్రసంధిగుండా దక్షిణమువైపుపోవుచుండిన కొన్ని జపానీయనౌకలపై జనవరి ౨౩వతేదితో ప్రారంభించి మూడురోజులలో డచ్చివారినౌకలును, విమానాలును దెబ్బలను వేసి మొత్తము ౧౫జపానీయనౌకలను నష్టము చేసినవి, అయిదింటిని అనుమానముగాను ముంచివేసినవి: ౧౦జపానీయనౌకలను ధ్వంసముచేసినవి,

బ్రిటిషువారివిమానాలు మధ్యధరాసముద్రములో ౨౩వతేదిన కొన్ని శత్రువిమానాలు పోవుచుండగా చూచి వాటిలో నౌకదాని ..... పెద్దదెబ్బవేసినవి- అశత్రునౌక నీటమునిగియుండవచ్చునని ఎంచుచున్నారు.

అమెరికాతూర్పుతీరమున అట్లాంటిక్ సముద్రములో ఒకవార్తనౌకను శత్రుజలాంతర్గామియొకటి ముంచివేసినది

లిబియాలో జెడబియా, అజ్డాబియా, సౌన్నుల మధ్య క్రొత్తగా ఏర్పడిన యుద్ధరంగము జనవరి ౨౫వతేదిన ఇంకను విస్తరించినది.

అమెరికాలో న్యూయార్కునగరమందు జనవరి ౨౫వతేదిన ఇంకనువిస్తరించినది.

అమెరికాలో న్యూయార్కునగరమందు జనవరి ౨౫వతేదిన ..... మంది మోటారుకారుల ప్రముఖులును, యింజనీరులును సమావేశమైతమ పరిశ్రమను సంపూర్ణముగా యుద్ధపరికరోత్పత్తికి వినియోగింప నిశ్చయించిరి.

సైకిల్ పై జవహర్‌లాల్

౧౫ సంవత్సరాల అనంతరం మరల

అలహాబాదు, జనవరి ౨౬ -

ఆనందభవనానికి కొంచెం దూరంలోవున్న స్నేహితుతో కలుసుకొనుటకు నిన్న సాయంకరం పండితజవహర్‌లాల్ నెహ్రూగారు సైకిల్ తొక్కుచువెళ్ళిరి.



వీరుసైకిల్ త్రొక్కి సుమారు ౧౫ సంవత్సరాలు అయినది, హెటోలుకేషన్ ... మాలంగా మళ్ళీ నిన్న సాయంత్రము సైకిల్ త్రొక్కుట జరిగినది.

కేంబ్రిడ్జి యూనివర్సిటీలో విద్యార్థిగావున్నప్పుడు తప్ప జవహర్‌లాల్ గారు తరువాత సైకిల్ ను తొక్కుట ఎన్నడునులేదని తెలియుచున్నది.

జవహర్‌లాల్ గారు ఎక్కినది స్వదేశీ సైకిల్. దీనిని ఆయన బొంబాయిలో తయారుచేసుకొన్నారు.

ఎల్. ఎన్. మలిక్ గారి కోరికమేరకు ఆనందభవనానికి ముక్కోపైకిల్ పెట్టించినారు.

మద్రాసు ఎన్నటికి రాజధాని కానేరదు

(ఉసర్ల శ్రీరామనృసింహం పంతులు గారు)

"శ్రీబాగ్ ఒడంబడిక" ప్రకారము మదరాసు ఆంధ్రరాష్ట్ర ముఖ్యపట్టణము కావలెనని ఉత్తర సర్కారులవారును రాయలసీమవారును ఒక ఏకీభావమునకువచ్చిరి మదరాసే ఆంధ్రరాజధానిగా తీరవలెనని పెద్దప్రచారము సాగినది. మొన్న విశాఖపట్టణము ఆంధ్రమహాసభలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు చెప్పినది సంగతులనుబట్టి చెన్నపురి ముఖ్యపట్టణముగా ప్రత్యేకముగా అనబడి తమిళులును తెలుగువారికిని త్రికరణములు రక్తపాతముచేత రక్షింపబడునని "ఒక దుష్టబుద్ధి" చెప్పుచుండెనని తెలియుచున్నది. దానిపై శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అభిప్రాయము చెప్పుచూ ఆంధ్రులు మద్రాసు రాజధాని కావలెనని పట్టుబట్టుటచేత ఆంధ్ర రాష్ట్రము ఫలించనేయి ఆలస్యమైనదని నారు. శ్రీ కల్లూరి సుబ్బారావుగారు (అనంతపురము శాసనసభ్యులు) కూడ అట్లే ప్రవచించిరి. అంటే మదరాసు పూర్తిగ తమిళ రాజధానిగ అంగీకరించిన ఆంధ్రరాష్ట్రము వచ్చియుండెడిదన్న మాట.

(ముందుగా రాజధానీ సమస్యను లేవదీయకుండ రాష్ట్రనిర్మాణమునకే కృషిచేయుమని కొందరి మతము. అట్లు చేసినచో ఆంధ్రవిశ్వవిద్యాలయము వలెనే ఏ విశాఖపట్టణమునకో రాజధానిని సర్కారులవారు తీసికొనిపోవుదురని రాయలసీమవారి భయము. అందులకనియే శ్రీబాగు ఒడంబడికలో రాయలసీమకు అనుకూలముగానుండు మద్రాసు ఆంధ్రరాజధానియని అంగీకరింపబడెను. అయితే మదరాసు, చిత్తూరు కడపజిల్లాలకు సమీపమైనను, బళ్ళారి అనంతపురము కర్నూలుజిల్లాలకు బెజవాడతో చెన్నపురి అంతియే. ఏకోటిల వారికుండుటచేతను తొల్త రాయలసీమాంధ్రులు విశాఖపట్టణమునకు రాజధాని తీసికొనిపోవుదురను భయముతో రాయలసీమవారు మద్రాసునకై పట్టుబట్టి అంగీకరించిరి. శ్రీ పాలుగల్లు రాజుగారు తొలుత బెజవాడలోనే విశ్వవిద్యాలయము స్థాపించినపుడు రాయలసీమవారుమండి ఏవిధమైన ప్రతిఘటనలేక అభ్యంతరము రాలేదని మరువరాదు. కర్నూలు ఆంధ్రుల ఉద్యమముతో రాజమండ్రియనియు బెజవాడయనియు పోట్లాడి అనంతపురమువారి కోర్కెలు కల్పించి చివరకు విశాఖకు తీసికొనిపోయిరని ఒకనాటి వారి రాయలసీమ ప్రజలలో విశేషమైన అపనమ్మకము కలిగినది]

మద్రాసు రాజధాని కావలెనను వారిలో కొందరు విశ్వాసముతో (Faith) యున్నారు. కొందరు ఒక పాలసీ (Policy) గా పేర్కొనుచున్నారు. చెన్నపట్టణము తొలుత తెలుగువారిదనియు, జనసంఖ్య లో తమిళులధికమైనను ఆంధ్రుల రాబడితో అధికముగా పెరిగినదనియు, రాయలసీమ వారికందుబాటులోనుండుననియు, మున్నగు కారణములు, శ్రీ (తమిళవారిలో నీకపడిన తెలుగువారు) కు దగ్గరయనియు, అంతటి అమూల్యమైనభవనసంపదను దులోని మరొక ఆంధ్రనగరములో మారల సృష్టి అనవసరవ్యయమనియు, మద్రాసులో సగము భాగమయినను మనకు కావలసినదని అందురు. ఇంకపోలీసీగా తీసికొను అధికసంఖ్యాకులు ఏమందురనగా ఎట్లుచెప్పినను విశ్వవిద్యాలయమునకు విశాఖపట్నమున్నట్లు రాజధానికి ఆంధ్రదేశమునకు చెన్నపురి ఒకదయనియు, చెన్నపురిలోనున్న ఆంధ్రసాంప్రదాయములు వృద్ధి కానివియు, విజయవాడవంటి ఆంధ్రదేశమధ్యనగరము సర్వతోముఖమైన ఆంధ్రరాజధాని ఏర్పడగలదనియు, ఎటులనిబడి తెలంగాణపు ఆంధ్రులను మన్నింపవలసి వచ్చినపుడు దేశమధ్యమందేరాజధానియుండవలెనని యు తెలంగాణ ప్రజ ఏనాటికి దేశములకు సమీపముగనుండవలెనని వారికోరదనియు, విశాలాంధ్రభూమిలో ఏనిమిది తొమ్మిది జిల్లాలకు లెక్క వలసిన చారిత్రపు వైశాల్యముకల తెలంగాణమునకు లోపరాలమని యు, ఆంధ్రజాతీయతవిజ్ఞానము దేశమధ్యనగరములో వర్ధిల్లగలదని చెప్పెదరు మరియు రాయలసీమలో ఒక్క కర్నూలు అనంతపురం జిల్లాలవారు బెజవాడ నేసమర్థింతురందురు,

ఆంధ్రమహాసభాధ్యక్షులు శరీ విజయగారు యీ మధ్యగవర్నరుతో మాట్లాడినపుడు కొంతకాలము మదరాసులోనే రాజధానియుంచుకొని తరువాత క్రమముగా ఆంధ్రదేశమధ్యపురమునకు మార్చుకొందుమని చెప్పిరట విజయగారి అభిప్రాయమును విశేషాంధ్ర ప్రజ అంగీకరింతురనినమ్మవచ్చును.

శ్రీ కోల చెన్న రామకోటేశ్వరరావుగారి కానకనుభాగధ్యేయు త్రివేణి ఆంగ్లమాసపత్రికా సంపాదకుడు "ఆంధ్రపత్రికలో వ్రాయుచు ఆంధ్రులు బెజవాడవంటినగరమును తమిళులు తిరుచనాపల్లి వంటిపురమును రాజధానులుగా చేసికొని మద్రాసును ప్రత్యేక రాష్ట్రముగా చేసిన ఆంధ్రతమిళ విభేదములు తొలగునని - ఢిల్లీ రాష్ట్రముగా చేసిన గాని మద్రాసు బొంబాయి కూడ రాష్ట్రములు కావలెనట ఇది రామకోటేశ్వరరావుగారి తునితగువు మధ్యవర్తిత్వపరిష్కారమువదరాసు ఆంధ్రులు కాని తమిళులుకాని ఉద్యమములు కాని ఎందులకు వదలకోవలెనో! తమిళులు తెలుగువారు కలహించెదరా? కలహించుటకు ఇదేమను కర్నాటకులువచ్చి మద్రాసు భాగములో రాజధాని పెట్టుకొందమన్నట్లుగాదు. లేక మళయాళీలు చెన్నపురిలో ఒక పేటలో తమ రాజధానియుండవలెనన్నట్లుకాదు - ఆంధ్రులు తమపూర్వనగరమైనమదరాసులో సగభాగమందు రాజధానిని ఏర్పాటుచేసికొనిన తమిళుల కాగ్రహమెందుకు? తామున్నదానియందే వ్యాపించి మద్రాసులో వలసవచ్చిన వారైన పటణము తమది తమిళులదియని అన్నింటికన్న ఉత్తరపరిసరాల్లో ఒరంపురముందు తెలుగువారుకూడ సంఖ్యాతులయ్యు అనగరముతో ఆంధ్రులచే నాక్రమింపబడినది మనముబళ్ళారిలో ఆంధ్రులు పెద్దసంఖ్యయున్నను "శెల్ఫ్-డిటర్మినేషన్" లో కర్ణాటకులదైపోయినది - (కేరళీయుల గారి ఆధ్వర్యంక్రింద కాంగ్రెసు మహాసభ లేర్పాటుచేసినసంఘము కేర్పాటుచేసిన) మద్రాసుస్థితి యిట్లున్నది. ఆంధ్రులు తమపరిహద్దునగరములందు యీవిధముగ మోసపోవుచున్నారు

తమిళులకు గ్రామమువచ్చునని ఆంధ్రులు మద్రాసనుండి తొలగిపోవ్యుటా న్యాయమైనవిషయమా? లేక రుసులగుప్పుగా తమిళులనుకూడ తిరుచనాపల్లికి పోవ్యుమనుట సమంజసమా? ఈ కారణముల చొప్పున మద్రాసు ప్రత్యేక రాజ్యముకావలెనట - చెన్నపురి ప్రత్యేక రాష్ట్రము చేయుటకు చెంగల్పట్టుజిల్లాను అందుచేర్చవలెనట. చెంగల్పట్టుజిల్లాలో రమారమి మూడులక్షలాంధ్రులున్నారు. ఇప్పుడు మద్రాసులోయున్న రెండున్నరలక్షల తెలుగువారితో అయిదులక్షలపైగా ఆంధ్రులు, కావోయే ప్రత్యేక మద్రాసు రాష్ట్రములో యుందురు - ఎనిమిదితొమ్మిదిలక్షల తమిళులుండుదురు. అప్పుడుమాత్రము ఆచిన్నరాష్ట్రములో ఆంధ్ర తమిళవిభేదములు వచ్చియుండవా? ఢిల్లీని రాష్ట్రముగాచేసిన కారణము వేరైయుండవచ్చును. అజ్మీరు-మార్వారా మాత్రమంటి రాష్ట్రము అర్థము లేదు. భరతఖండములోని జిల్లాలలోనిమిక్కిలి పెద్దదైన విశాఖపట్టణమండలమును ప్రత్యేకరాష్ట్రముగ ఏలచేయరాదు? ఒకవేళ్ళరు అనంతగిరి లేక మహేంద్రగిరిలో వేసవివిశ్రాంతియున్న విశాలమైనమండలము, ఇట్లా రాష్ట్రము చేసికొనిపోవు చున్న ప్రతిజిల్లా లేక రెండుమూడుజిల్లాలు రాష్ట్రము చేయవచ్చును.

మదరాసు ఎన్నటికి రాష్ట్రముకానేరదు. అట్లా చేయుట అసందర్భమేయగును. పరిసరములలో యున్న చెంగల్పట్టులేక దక్షిణార్కాటు చిత్తూరు కల్పినను ఆంధ్రతమిళభేదములు తగ్గవు, ఒక్క చన్నపట్టణమునకే "త్రికరణములు రక్తపాతము" తప్పిదేమటి చెంగల్పట్టుకలిపిన ఆవలహము లెట్లు మాయమగును? మద్రాసులోయున్న రెండున్నరలక్ష ఆంధ్రజనసంఖ్య అట్లుంచి మదరాసుతో ఏయితరజిల్లాకలిపినను రెంటికిఒకపాలు తెలుగుకలిసిరీరవు

చెన్నపురిలో సగముభాగము తెలుగువారికి రాజధానిగా పొందుటలో తమిళులకు క్రోధము కలుగు మిక్కిలి ఆక్షేపణీయమైనది అసలు అధికసంఖ్యాకులైన ఆంధ్రులు చెన్నపురిని రాజధానియని రాజకీయముగా భావించుచున్నారు. దక్షిణాంధ్రుల భాషాభివృద్ధి ముఖ్యావసరమే కాని ఎదుబదిలక్షలసంఖ్యగల తెలంగాణము ఆంధ్రులు ఎన్నటికి వదలుకొనలేరు చెన్నపురిలో సగభాగమడిగినచో తమిళుల క్రోధమున్నను ప్రతిఘటింపగలిగియూ తమ(ఆంధ్రుల) రాజధాని సర్వతోముఖాభివృద్ధిగాంచుటకుగాను తెలంగాణము కోరకున్నా విజయవాడవంటి దేశమధ్యనగరము నమార్చుకొని విశాల సౌభాతృత్వభావమును ప్రకటింపగలరు. ఇందుచేతతమిళులు పట్టుమీది తిరుచనాపల్లి వెళ్లనక్కరలేదు - మద్రాసు రాష్ట్రముకానక్కరలేదు.

నాలుగవ శిశుప్రదర్శనము

[illegible] ఆంధ్రయువతీమండలి యాజమాన్యమున శిశుప్రదర్శనం జరుపబడినది- శ్రీమతు లు [illegible] వసంత, [illegible] గార్లు ప్రార్థన చేసిన తరువాత శ్రీమతి రంగమ్మ రెడ్డిగారు అధ్యక్షురాలిని ఎరుకపరుచుచు వారియొక్క విద్యానైపుణ్యత నా [illegible] వారి సేవను గురించి విపులంగా చెప్పిరి-అధ్యక్షురాలు గంభీరమైన ఉపన్యాస మిచ్చిరి-ఈవిధంగా వచ్చినవారు శిశువులను గురించి వారిని ఏవిధంగా పెంచడం, వారి ఆహార విషయం తల్లిపాలవల్లకలిగే లాభములు ఇతర పాలవల్ల దాయిపాలవల్లకలిగ నష్టాలు బహుమతులు శిశువులకు కాదు- శిశువుల యొక్క తల్లులకు ఇవ్వవలసియుండును- ఎందుకనగా ఒక చిత్రకారుడు మంచిచిత్రమును చిత్రించి నట్లయిన బహుమతి చిత్రకారునికి కాని చిత్రానికి కాదు- ఆదేవిధముగా శిశువులను ఆరోగ్యవంతులుగా మంచివిద్యాబుద్ధులు నేర్పే బాధ్యత తల్లిపై ననే ఆధారపడియుండునని, ఇంకా అనేకవిషయాలు మాట్లాడినారు-

రెడ్డివసతిగృహబాలికలు చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు వ్రాసిన హాస్యప్రదర్శనం చేసి ప్రేక్షకులను కడుప్రుబ్బ నవ్వించినారు- వైయం బి ఎ కార్యదర్శిగారగు మిస్టర్ షాగారి కుమారుడు [illegible] నాట్యమాడి ప్రేక్షకుల ఆనందములో ముగ్ధులను చేసినారు-శ్రీయుత రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు మండలిపైన అభిమానంచే ప్రదర్శనమునకు విచ్చేసి తమయొక్క సంతోషమును వెల్లడించి [illegible] రూపాయలు నాట్యము హాస్యము చేసిన బాలికలకు బహుమతులకొరకు ఇచ్చినారు- గొప్పవార్లకు ఆదరాభిమానాలుంటేనే కాని ఇటువంటి సంస్థలు ముందుకు రాజాలవు- లేడి డాక్టర్ శ్రీమతి [illegible]బాయిగారు మండలిపైన అభిమానంచే రెండు గంటలసేపు శిశువుల నుచూచివారి వారి ఆరోగ్యమునుబట్టి వయస్సును బట్టి బహుమతులు నిశ్చయించినారు. ఆ తరువాత బహుమానప్రదానం జరిగినది మూడు సంవత్సరముల నుంచిగూడ బహుమతులు శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారు తమ స్వంతమునుంచే ఇస్తున్నారు- ఈ సంవత్సరముగూడ మూడుబహుమతులు [illegible] నారేత్వచ్చినారు మొదటిబహుమతి దేవిదీక్షాగుల్షన్ [illegible] అత్మారామయగారి అబ్బాయి [illegible] ప్రకా[illegible] వయస్సు [illegible]నెలలు తూకం [illegible] పౌనులు రెండవబహుమతి హిమాయతు నగరంలో ఉండే యస్ కె అయ్యర్‌గారి విద్యాదేవి వయస్సు [illegible] నెలలు తూకం [illegible] పౌనులు మూడవ బహుమతి శంకర్‌రెడ్డిగారి అబ్బాయి రవి [illegible] వయస్సు [illegible] నెలలు [illegible] పౌండ్లు ఈప్రకారంగ బహుమతులు ఇవ్వబడ్డాయి చివరకు [illegible] కార్యదర్శిని కృతజ్ఞతతో కార్యక్రమము ముగిసినది.

అమెరికాఖండరాజ్యాల నిర్ణయము

[illegible] జనవరిలో జరుగుచుండిన అమెరికా ఖండపు [illegible] ప్రతినిధుల మహాసభవారు తుదకు నాలుగు అంశములుగల ఒకపత్రమును ఆమోదించినారు- ఆ నాలుగు అంశములు తెలుపబడుచున్నవి ౧- అమెరికాఖండేతర రాజ్యము చేయు దురాక్రమణముల వల్ల అమెరికాఖండ రాజ్యాలస్వాతంత్ర్యమునకు భంగము కలుగుచున్నదికనుక ఆయుద్దములు అమెరికాఖండమందలి ప్రజాస్వామిక రాజ్యాల [illegible] దురాక్రమణగా భావించుచున్నవి- (౨) ఇప్పుడు అమెరికాఖండముపై తలపెట్టినదురాక్రమణ తొలగిపోవు నంతవరకు అమెరికాఖండ ప్రజాస్వామిక రాజ్యములన్నియు ఆత్మరక్షణకై [illegible] పని చేయు[illegible] అమెరికాఖండమందలి ఒకదేశముపై [illegible] చేసినను [illegible] దేశముపై [illegible] ప్రకటించినవి- అందువల్ల అమెరికాఖండపు ప్రజాస్వామిక రాజ్యాలు అరాజ్యాలతో మైత్రి ఉంచుకొనజాలవు- [illegible] అరాజ్యాలతో మైత్రి నివర్తించు కొనవలెను [illegible] అమెరికాఖండపు ప్రజాస్వామిక రాజ్యాలన్నియు కలిసి ఆలోచించి నిర్ణయము చేయగలవు-

ఇవి [illegible] ఇంతేగాక [illegible] రాజ్యాలను యుద్ధానికి కావలసినసాధనంతయు ఎక్కువగా ఉత్పత్తి చేసి అమెరికాఖండరాజ్యాలలో వేటివేటికి ఏవి అవసరములో వాటి వాటికి [illegible] చేయుటకు కూడ నిర్ణయించినవి- పరివారలను [illegible] కొనసాగుటకును, [illegible] గవిచేయుటకునుకూడ నిశ్చయించినవి-

బ్రిటిషువిమానమంత్రి సెక్రటరీ

బ్రిటిషువిమానమంత్రి [illegible] [illegible] బ్రిటిషువారి [illegible] [illegible] బ్రిటిషువారి [illegible] విమానాలు [illegible] ఇటలీ [illegible] మొదట బ్రిటిషువిమానాశ్రయముల పై [illegible] కావున [illegible] [illegible] చెప్పెను-

ఒక ఆక్షేపణ

[illegible] ఏమి [illegible] తెలిసి [illegible] చారించ [illegible] కొనుటకు [illegible]

స్వేయిజలో [illegible]

[illegible]

[illegible] జన్మదినోత్సవ [illegible] కారణమైయుండవని [illegible] చేయుచున్నారు-

గోలకొండ పత్రిక

వృషనామ సం॥ర మాఘ శు॥ ౧౨ గురువారము

కాంగ్రెస్ నిర్ణయము

అఖిలభారత జాతీయమహాసభా కార్యనిర్వాహక వర్గమువారు ఇటీవల సమావేశమై యుద్ధమును గురించి తమ దృక్పథమును వెల్లడించిరి ఒకటిన్నర సంవత్సర కాలముక్రిందట పూనానగరములో సమావేశమై యుద్ధసహాయము చేయుదుమనియు కాని భారతదేశానికి స్వాతంత్ర్యమిచ్చిననే యీపని చేయువారమనియు వారు తీర్మానించిరి అయితే దానివలన యేమియు ఫలితములేక పోయెను తర్వాత సత్యాగ్రహము ప్రారంభమయ్యెను. వ్యక్తిసత్యాగ్రహమే యైనను ౧౦౦౦౦కు ముఖ్యమైనవారే జెయిళ్లకు వెళ్లిరి. ౧౫ నెలలపాటు వారు జెయిళ్లలోనుండిరి ఈమధ్యకాలములో ఇండియాలోని పత్రికలున్నూ మితవాదనాయకులున్నూ, ఇంగ్లాండులోని పత్రికలవారున్నూ, ఏకధాటిగా ఇండియాతో సమాధాన పడవలెనని మాటిమాటికి ప్రకటించిరి. పార్లమెంటులో ఎన్నితూమారులు సభ్యులు ప్రశ్నించిరి. అన్నిటికొక్కటే ఏకమూలికా ప్రయోగము అదిఅగస్టునాటి వైస్రాయి వాగ్దానమే! ఇది సకలరోగసంజీవనౌషధమని అమెరీగారు స్వరము మార్చకుండా ఒకేరాగముతో నేటివరకునూ పాడుచూవచ్చినారు.

జపాను యుద్ధములో ప్రవేశించెను, మలయాపై తీవ్రముగుదెబ్బతీసెను హవై ద్వీపాలను ఆక్రమించుకొని అమెరికాకు పసిఫిక్‌లోని కీవచ్చుటదుర్గము గుసగ్లాగా చేసెను. ఫిలిప్పైనలను క్రమక్రమంగాకబళించుచున్నది. సింగపూరును సమీపించుచున్నది సింగపూరుపడిపోతే ఇండియాకు ప్రమాదముతప్పదు అని అమెరీగారే జపానుయుద్ధములో ప్రవేశించు కాలమందే సెలవిచ్చిరి. తాయిదేశాన్ని ౫౪గంటలలో జపానుఆక్రమించుకొనెను. బర్మాలో కొంతభాగమును కత్తిరించెను రంగూనుపై భీభత్సము చేయుచున్నది. ఈ భాగకు భీతాహులై కలకత్తా రంగూను నగరాలజలులు భాళీఅయిపోవుచున్నారు. మద్రాసు నగరమువారుకూడా అలజడులకుపైగా లేచిపోయిరి,

ఇట్టి వాతావరణములో ఏమర్తుల కొరకు డా సత్యాగ్రహులను బ్రిటిషిండియా ప్రభుత్వమువారు వదలివేసిరి ఈ వదలివేయుటలో ఏమో అంతరార్థమున్నదని అందరునూ అనుకొన్నారు. ఇక అమెరీ కొత్తరాగమేమైనా తీయునేమో అని ఆశించినారు కాంగ్రెసుకార్యవర్గమువారు రెండుమారులు సమావేశమై దీర్ఘాలోచన తర్వాత ఇంచుమించు పూనా తీర్మానమువంటి తీర్మానమును చేసిరి మహాత్మాగాంధీగారిఅహింసకదివిరుద్ధమైనట్టిది. అందుచేత మహాత్ములవారు సత్యాగ్రహ నాయకత్వమునుగూడా వదలుకొని కాంగ్రెసుచేసిన సత్యాగ్రహమును నడుపుబాధ్యతను వహించవలెనని వేరైరి అధికసంఖ్యాకులగు నాయకులు యుద్ధసహాయము చాస్తువునకు అహింసకు స్వస్తిచెప్పుటకు తీర్మానించుకొనిరి- కాని ఏరీతీర్మానములో ఒక ముఖ్యమగు షరతున్నది. బ్రిటిషువారు భారతదేశానికి స్వాతంత్ర్యమిస్తేము పూర్ణముగా సర్వత్యాగములనుచేసి పూర్ణాహుతికైనను సిద్ధపడి భారతదేశాన్ని రక్షించుచుకొంటాము మరి బ్రిటిషువారికివిజయము చేకూర్చుతాము అని వారభిప్రాయపడినారు కాని యింతవరకు బ్రిటిషు ప్రభుత్వమువారు ఏమియు సంచలనము చూపలేదు పైగా గతవారము పార్లమెంటులో అమెరీగారుమరల పాతపాటనే పాడినారు. అమెరీగారిదేమిలెక్క! చర్చిల్ ప్రధానిగారు అమెరికాలో ఉన్నారు. వారువచ్చినస్పష్టము గాగలదని కొందరు ఆంగ్లనాయకులన్నారు. చర్చిలుగారు అమెరికానుండి ఇంగ్లాండునకు వెళ్ళిరి. కాని ఇండియా విషయములో వారినుండి ఆశపెట్టుకొనుట నభఃపుష్పమును ఆశించునట్టిదిగానుండును. వారి భావములు హిందూస్థాన స్వాతంత్ర్యమునకు పూర్ణముగా వ్యతిరేకించినట్టి పని అందరును ఎరుగుదురు, ఇర్విన్ప్రభువు గాంధీగారితో ఎందుకుకలిసెను అర్ధనగ్న పక్కీరుకో నాచక్రవర్తి ప్రతినిధియగు వైస్రాయి కలియుటయా? అని చర్చిల్ గారేకదా ఆగ్రహించుకొని యుండిరి. ప్రధానమంత్రిగారికి ఇండియా మంత్రిలోబడి యుండునేకాని స్వతంత్రించి యిష్టమువచ్చినట్లు వరప్రసాదా లిచ్చువాడు కాడు. కావున అమెరీగారిని తీవ్రముగా విమర్శించుట తప్పు.

ఇప్పుడు కాంగ్రెసువారు చేసినతీర్మానముసవ్యయముగానే యున్నది. భారతదేశానికి డొమినియన్ దర్జానిత్తును న్నారుకదా ఆ డొమినియన్ దర్జా వెస్టుమినిస్టర్ శాసనమునకు బద్ధమైనట్టిదేనా అని గాంధీగారు రెండేండ్లక్రిందట అడిగియుండిరి. "అవును వెస్టుమినిస్టర్ శాసనమునకు సంబంధించినదే" (West minster Variety) అని వైస్రాయిగారు జవాబిచ్చియుండిరి. మరియొకసంఘటనయొక్కటున్నది. అదిచ్చు పద్ధతిలోను కాలనిర్ణయము కోనుమాత్రమే యున్నది, ఎప్పుడిత్తురండీఅంటే దానికెన్ని ద్రావిడప్రాణాయామములు సూచనలైనను చేయుదురు కాని ఇంతకాలములో ఇత్తుము అని బ్రిటిషుప్రభుత్వమువారెన్నిమారులడిగినను చెప్పకపోయిరి దానివలన భారతీయులకు డొమినియన్ దర్జా దొరుకునను నమ్మకము లేకపోయినది మరియిప్పటి మాటయేమి! ముందు ఇయ్యనున్న డొమినియన్ దర్జాకు నంచకారముగా ఇప్పటియేర్పాట్లచే నిరూపించుడనికోరగా వైస్రాయిమంత్రివర్గములో ఇదివరకు ఇంగ్లీషువారే యెక్కువగా ఉండిరి- ఇప్పుడుయిద్దరుమువ్వురుతప్ప అందరున్నూ భారతీయులేకదా అని అంటున్నారు అయితే యీమంత్రులకేమి అధికారాలున్నవి వారు వైస్రాయిగారు చెప్పినట్లువినవలెను వారుచెప్పినట్లు వినుటకు వైస్రాయిబహాద్దరుగారు బాధ్యులు కారు- మరిఅందరున్నూ భారతీయమంత్రులైతేమాత్రమేమి లాభము మంత్రులైనవారికి జీతాలలాభము మాత్రము కలుగును.

ఇప్పుడైనను మించినది చేసుకు భారతదేశమునకు గానవచ్చుట చాలాఅవసరమని కాంగ్రెసునాయకులను చున్నారు భారతదేశమంతయు కాంగ్రెసువారి నిర్ణయముపై బ్రిటిషప్రభుత్వమెట్లు ఆచరించూసునో అని నిరీక్షించుచున్నది ఇంతవరకు ఆలోజనకరములగు సూచనలులేవు భావిగతి యెట్లున్నదో యేమో!

నాగపూరు హరిజన వసతి గృహము

గాంధి మహాత్ముని ఉపన్యాసము

గాంధి మహాత్ముడు వర్ధానుండి తిరిగిపోవుచుండు జనవరి ౨౪వ తేది ఉదయము నాగపూరులో అక్కడ హరిజనులకైనిర్మించిన చొక్కమేళ వసతిగృహముయొక్క ఉత్సవసందర్భమున అవసతిగృహమునుజరుగగా, కొందరు నల్లజెండాలుపట్టుకొని 'మహాత్ముని బహిష్కారము' అను కేకలు వేసిరి- అరుతోత్సవ సమయమున మహాత్ముడు ఉపన్యసించ నారంభించగా బయట అల్లరియెయ్యెను అల్లరిచేసినవారలు రాళ్లువేయుటకు ప్రారంభించగా సభలోని పురుషులు స్త్రీలు, పిల్లలు ఆందోళనచెందిరి- ఈఅల్లరి నేరవేటుచేసిన వారలలో కొందరు వేదికమీదికి వచ్చి గాంధిమహాత్మునికిపంపించిన ఆహ్వానము ఏకగ్రీవముగపంపించినట్టిదిగాదనియు, అందువల్ల అసమయమున గాంధిమహాత్ముడు అధ్యక్షతవహించి యుండవలసినది కాదనియు, ఇదియే తమ ఉద్దేశమనియు చెప్పెను- గాంధిమహాత్ముడు హరిజనులకేమియు చేయలేదనికూడ అరిచెను

ఆసమయ గాంధిమహాత్ముడు తనసుపిలుచుట తటస్థకాదని చెప్పెను అస్పృశ్యతానివారణ కాంగ్రెసుయొక్క ప్రధానకార్యక్రమమనియు తాను ఎక్కువకాలమును హరిజనుల క్షేమమునకై వినియోగించుచున్నాననియు, ఇంతవరకు జయముకలుగనిచో రెండింతల ప్రయత్నము చేయవలెననియు మహాత్ముడు చెప్పెను, ఈమాటచెప్పుచుండగా అల్లరియూరలోనివారలు వేసిన రాళ్లవల్ల పదేండ్లబాలుడొకడును ౨౦ ఏండ్ల యువకుడొకడును దెబ్బలు తిని వారల తలలనుండి రక్తముధారముగా కారుచుండెను గాంధిగారు సభలోని నాయకులు కొంత సహించవలసిందని కోరి అల్లరిమూకవారలతో వారలు ఏర్పాటు చేసే ఎవసభలోగాని తామువచ్చి చెప్పగలననియు, వారలప్రశ్నలకు సమాధానములను చెప్పగలనని యుచెప్పెను ఆ దుష్టజవాబురాలేదు ఈఅల్లరి చేసినవారలపై ఎవరును ద్వేషముంచుకొనవలదని గాంధిమహాత్ముడు సభవారికివిన్నవించుచు ఇట్లు చెప్పెను "కోపమును ప్రేమతోను హింసను అహింసతోను మీరుజయించవలెను" తర్వాత 'హిందూ'పత్రికవిలేఖరి వారిని "హితవాద" పత్రికకార్యాలయములో దర్శించగా, మహాత్ముడు నిరపరాధి బాలురైన కొందరు దెబ్బలనుతినినందుకు తనమనస్సుకు చాలాఖేదము కలిగెనని చెప్పెను

సభలో ఉపన్యసించుచు మహాత్ముడిట్లు చెప్పెను. "నా జీవితమంతయు నేనుహరిజనుల సేవచేయుటకును, హిందూమతమునుండి అస్పృశ్యతాకళంకమును తొలగించుటకును ప్రయత్నించుచున్నాను. ఉద్దేశించినలక్ష్యమును మనము చేరలేకపోయినది నిజమే, అందుకైయింకను ఎక్కువకృషి చేయవలెను అంతేకానిహిట్లరువలె తీక్ష్ణమైన పని చేయుటవల్ల తమకష్టములన్నియు పోవునని ఏందిహింసాభూయిష్టములైన అల్లరులనుచేయుట పూర్తిగాతప్పు, దానివల్లవారలఉద్యమమునకు సహాయముకలుగదు, దానిఅభివృద్ధికి విఘాతము కలుగును

క్రొత్త అర్ధణానాణెములు

యుద్ధమువలనల్ల చిన్న నాణెములు కావలెనని ఎక్కువగా అడుగుచున్నారు అందులోను చిల్లరఅవసరముయింకను ఎక్కువైనది అందుగల్ల ఇండియాప్రభుత్వమువారు చిన్నచిన్న అర్ధణాలను చేయించదలచినారు ఇవి చతురస్రములుగానుండి గుండ్రనిమూలలుగలిగియుండును. ఇప్పుడు ఆణాలరుపులో నాల్గింటు మూడుపాళ్ళలను పుగలిగియుండును నికెల్ లోహమును మిగిలించుకొనుటకై ఈ క్రొత్తఅర్ధణాలను, ఇకముందు అణా అనుకూలించి నికెల్, కంచుగలిసినలోహముతో చేయదలచినారు-

శ్రీనిజామాంధ్రీయ చిత్రభాను సంవత్సర పంచాంగము

ఈపంచాంగము శ్రీయుత వెంకటరామేశ్వర జోశిగారి వ్యవస్థాపకత్వమున లక్ష్మీనారాయణ శాస్త్రి, సదాశివసిద్ధాంతిగారలచే గుణితమై, అనంతరామశాస్త్రిగారిచే పరిష్కృతమైనది ప్రకాశకులు చందనారాయణశ్రేష్ఠి జనరల్ బజారు, సికింద్రాబాదువారలు

ఇదినిజాం రాష్ట్రమును దృష్టిలోనుంచుకొని గుణింపబడినది ఇందులో ఈసారియుద్ధకారణముచల్ల కాగితముధర ఎక్కువగుటచే ఏకాదశి, విజయదశమి మున్నగునిర్ణయములు చర్చతగ్గించబడినది తక్కినసంవత్సరఫలితములు, కొత్తులగ్రహము మున్నగునవి పూర్వమువలెనే యున్నవి

ఆంధ్రులకొక మనవి

ఆంధ్రత్వమును కాపాడవలెనన్న ప్రప్రథమున ఆంధ్రసంస్కృతి, ఆంధ్రభాష, ఆంధ్రతేజము కాపాడవలెను గొప్పగొప్ప ఆంధ్రవీరులసమగ్రమైనచరిత్రలప్రోగుచేసి వారి సత్యస్వరూపమును ఆంధ్రుల సమక్షమునందుంచివారిలో జాతీయఅభిరుచి పెంపొందించవలెను

నేడు ప్రజాభిమాన అభ్యుదయమునకై పాటుపడుచున్నది అట్లొనర్చుటయందు ఇతర జాతులు ఉపకరించినవారు చిరంజీవి వారిధ్యేయము నేను అను వారిజాత్యభ్యుదయమే ప్రపంచమువారే గంగలోపడినసరియే.

ఇట్టి పరిస్థితులయందు హిందువులు తమను కాపాడుకొనియుండుట కడులోపము యైన అంశము, కొందరుహిందువులను శబ్దములో జేకులత్వపువాసనపసిపట్టుదురు హిందూశబ్దమేవారికిత్యాజ్యము- హిందువులమని చెప్పుకొనుటవారికి అభ్యంతరమైయున్నది- హిందుత్వరక్షణకై గొప్పగొప్ప వీరులు తమరక్తమును నీళ్లమాదిరి జలల్లిరికదా! అట్టిహిందుత్వమునే నేడు స్వహస్తములచేతగంగలోవేయుచున్నారు మనసోదరులు- ఎంతదుఃఖకరమైనవిషయమోగమనించుడి.

౩౧వ జనవరినాడు ఆంధ్రజాతి గౌరవచిహ్నమైన కృష్ణదేవరాయలవారిపట్టాభిషేకమహోత్సవ సందర్భమున ఒకగొప్పసభజరుప నిశ్చయించినాము- ఆంధ్రులందరు నాడు ఆంధ్రప్రాంతములోని పల్లెలలోనునగరములందు సభ జరిపి ఆంధ్రులకు ఆంధ్రమహిమ తెలిపి ఆంధ్రత్వము హిందుత్వముకై పాటుపడుటకై ప్రోత్సహించుడి-

హిందూప్రజామండలికొఖలు సభ జరిపి ఈక్రిందవిధముగ తీర్మానించి, తీర్మానప్రతులు విద్యాశాఖమంత్రిగారి సన్నిధికిపంపవలెను

"ఆంధ్రుఇసంస్థానమందు రమారమి డెబ్బది లక్షలకు సర్కారువారికి పన్నుధికముచెల్లించువారాంధ్రులే- అట్టిఆంధ్రుల మాతృభాషయగు ఆంధ్రభాషపైజరుగుచున్న ఉపేక్షతన్యాయముగలేదు- కావున సర్కారుగసర్కారువారుఆంధ్రభాషకు చిరస్థానమొసగి ఆంధ్రులలో ప్రబలియున్న అసంతోషమునుబాపగలరు-"

ఇట్లు,
వి. రామచంద్రరావ్.
సెక్రటరీ హిందూప్రజామండలి
(కేంద్ర సమితి)

మద్యనిరోధక ప్రచారము

(ఓ-వి) ములుగూరు, తేదీ౧౪-౧-ఇస్ఫందార్ ౧౩౫౧ఫ

ఈగ్రామము హైదరాబాద తాలూకా కరీంనగరముజిల్లాలోచేరినది -ఇచ్చట గృహసంఖ్య (౩౧౦) జనసంఖ్య (౨౫౯౩)కలదు-ఇచ్చటొకకులిఖురేలు మొరాజాగ రికాలము నాటికొలకలదు

ఈగ్రామప్రజల ఆహ్వానముపై మద్యపాననిరోధక కేంద్రసంఘము పక్షమున ప్రచారకులగు శ్రీయుత బి. రాఘవేంద్రరావుగారు ప్రచారార్థము పంపబడిరి- పైతేదీలలో శ్రీ రావుగారు సభలుగావించి సభికులకు సంఘముతో పరిచయముకలుగజేసి, సంఘ కార్యవిధానము, ఉద్దేశ్యములను తెలుపుచుమద్యములవల్లకలుగు ఆర్థిక,నైతిక సాంఘిక నష్టములను బోధించిరి- తమపరి యక్షిణీ దీపముద్వారా మత్తుపదార్థములవల్లకలుగు నష్టమును తెలుపు చిత్రపటములను చూపి ప్రజలు ఈ దురభ్యాసమునువీడి సుఖజీవనము గడుపగలరని కోరిరి-సభికులలో మ-ని-శే-సంఘ సాహిత్యము పంచిపెట్టబడెను సభలు కృతజ్ఞతపై ముగిసెను,

హన్మకొండ-(వరంగల్లు) తేదీ౧౬-౪-౫౧ నేడు ఇచ్చట యక్షిణీదీపప్రదర్శనము గావించి మద్యనిరోధకప్రచారము గావింపబడెను

కొలనుపాక ఆంధ్రజనసంఘము

[స్వ-వి] ౨౩-౪-౫౧ ఫ

కొలనుపాక పట్టిసంఘకార్యసభ్యులగు శ్రీ అకుల వెంకయ్య, మాధవునగారలతోకలిసి పట్టిసంఘకార్యదర్శిగారు ౧౯-౪-౫౧తేదీనాడు వర్మారెడ్డిగూడెము వెళ్లి ఆంధ్రోద్యమమునుగురించి చెప్పి పట్టిసంఘమునకు సభ్యులనుచేర్పి గ్రామసంఘమేర్పరచిరి, ఆ దేదినము రఘునాథపురము వెళ్ళి శ్రీ శెట్టి వెంకటనరసు సాహాయ్యముతో సభ్యులనుచేర్చి వారితోకూడుకొనిన గ్రామసంఘమేర్పరచిరి అరాత్రిఅచ్చటనేయుండి గ్రామప్రజలతో ఇష్టాగోష్టిజరిపిరి, ౨౦-౪-౫౧ ఉదయము గొరాయపల్లికి వెళ్ళి సభ్యులనుచేర్చి చిన్న వెంకటరెడ్డిగారిని అధ్యక్షులుగచేసి గ్రామసంఘమేర్పరచిరి అచ్చటనుండి సాదుపల్లికను రాజపేటసంస్థానమందలి గ్రామమునకువచ్చి పద్మశాలీలకుగల కష్టములను విచారించి వాటినివారణోపాయములు ఆలోచించి కొదవసుమునకేగి బాగీరుగ్రామమునకు సాయంత్రమునకు వెళ్ళిరి- పట్టిసంఘమునకు సభ్యులనుచేర్పి గ్రామసంఘముస్థాపించిరి ఆ రాత్రి కొలనుపాకకు వచ్చుచు మార్గమధ్యమున చిన్న గ్రామమునకు వచ్చి ఉదయమునసభ్యులనుచేర్పి గ్రామసంఘమేర్పరచి కార్యకర్తలు కొలనుపాకకు చేరిరి- ౨౧-౫౧ ఇస్ఫందారు సాయంత్రమునకు కే. రామరెడ్డిగారు అరుట్ల రామచంద్రారెడ్డిగారు మాటూరు గ్రామమునకు చేరిరి- పట్టిసంఘ కార్యవర్గసభ్యులు గుండా చెన్నకేశవరెడ్డిగారు కార్యకర్తలకార్తిధ్యమొసగి కమతములో రాజనవసభ్యులనుపట్టిసంఘమునకు చేర్పి గ్రామసంఘమునకు శ్రీ చెన్నకేశవరెడ్డిగారు అధ్యక్షులుగను శ్రీ సోమిరెడ్డిగారు కార్యదర్శులుగను యెన్నుకొనిరి ౨౨ ఇస్ఫందారు ఉదయమున బయటూరుకు జాగీరు గ్రామమునకు శ్రీ చెన్నకేశవరెడ్డిగారియుక్తముగ కార్యకర్తలువెళ్ళి యూతైజయించుకును సభ్యులనుచేర్పి గ్రామసంఘముస్థాపించి అదేరోజాపగలు మాటూరు చేరిరి- అప్పటనటొలు మాటలో మూడు కొండలగు గ్రామాలకువెళ్ళుచున్నారు.

స్థానిక వార్తలు

గా. రసిదొంటుబహద్దరుగారు సికింద్రాబాదులో మహిబూబుకాలేజీ భవనమును విస్తరణకై నూతనముగాకట్టబడుచున్న ఒంగోల శంకుస్థాపనము గతశుక్రవారమునాడుచేసిరి దీనికిగాను రెసిడెన్సీవారు ౧౫౦౦౦రూ॥ ఇచ్చిరి. మరియు ఈ క్రిందివారును విరాళములిచ్చిరి రాజాపన్నాలాలుగారు ౧౨౫౦రూ రాజారాండేవరావు బహద్దరుగారు ౧౦౦౦ సిద్దంశెట్టి రామేశ్వరరావుగారు ౫౦ ౧౦గాళిసాబ్ గారు ౫౦౦, శ్రీనివాసశెట్ గారు ౫౦౦, ప్రొద్దుటూరివీరన్నగారు ౫౦౦, రాజాశ్యామరాజుగారు ౫౦౦, ఖాన్ బహద్దుర్ అల్లావుద్దీన్ గారు ౫౦౦, రాయ్ సాహెబ్ బూర్గుల మహాదేవుగారు ౫౦౦, ఇతరులును చిన్నచిన్న మొత్తాలు చాలా యిచ్చినారు.

...

సత్యార్థబాబుగారు ఢిల్లీలో రక్షణసంఘములో పాల్గొనుటకు ౩౧ జనవరినాడు వెళ్లుచున్నారు

...

నవాబ్ గాజీజంగుబహద్దరుగారు ఉపకారవేతనముపై ఉద్యోగమునుండి విరమించినారు. వారి స్థానములో మీర్ హాషిమలీఖాన్ గారు కోర్టు తక్కీ-చేయు అధికారిగాని యున్నవారు వారి స్థానములో సర్కారీవకీలుగారగు మగ్దూంఖాను గారు నియోగింపబడినారు

...

ఉగ్గీరులో హైదరాబాదుసంస్థాన ఆర్యమహాసభ ౧౨,౧౩,౧౪, ఫిబ్రవరి తారీఖులలో జరుగుచున్నది

...

నాగపూరులో జరుగనున్న స్థానిక పాలనమహాసభలో హైదరాబాదు ప్రభుత్వ సంఘమునకు కృష్ణస్వామి ముదిరాజుగారును మహమ్మదలీ మాసలీగారును ప్రతినిధులుగా వెళ్ళుచున్నారు

సర్ ఆథిల్ జంగుగారి యాజమాన్యములో హైదరాబాదు సైంటిఫిక్ పరిశోధన కమిటీసమావేశమయ్యెను. వారు ౨౦౫౦౦రూ॥ వ్యయములపరిశోధనకై ఇచ్చుట అంగీకరించిరి, మూలికలరసాయనపదార్థాలప్పుడి, నార, అడవిచెట్లనుండి ఉపయోగము, మద్యగుణములను పరిశోధించుటకై యీమొత్తమును వినియోగింతురు.

హైదరాబాదులోనిరాజకీయ నిర్బంధితులను విడుదలచేయుటనిమిత్తము గోవిందరావునానల్ గారును,బి-నారాయణరెడ్డిగారు రామచంద్రరావు ఆంతూగారు, కనేరవాల్ గారును, యస్-బి-నాయక్ గారును రామచంద్రరావువందేమాతరముగారును వెంకటకృష్ణగారును అజహర్‌హసన్ గారితోకలిసి మాట్లాడిరి- వీరుచెప్పువిషయాలను వారువినుకొని దానిపైప్రభుత్వమువారు ఆలోచింతురని చెప్పిపంపినారు-

...

హైదరాబాదురాష్ట్రకర్ణాటకక్షత్రియ మహాసభ గుల్బర్గాలో మార్చి ౩,౪ తేదీలలో సమావేశముకానున్నది-అజారావుకీలుగారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడినారు-

హైదరాబాదునగరమునుండిసికింద్రాబాదువరకు ఇండ్లలోనుండు కావులను ఉపయోగించుకొనుటకు సహాయవారికొన్ని వసతులకై దోమలవృద్ధికాకుండా ఏర్పాటుచేసి సెలవిచ్చినారు-నగరములో ౪౦౦౦కావులున్నవి-అందు ౧౧౦౦౦వరకు రక్షోమాయించియుండిరి- ఇప్పుడువాటినిమరల వాడుకొనుటకు సెలవిచ్చినారు-

...

హైదరాబాదునగరానికి విమానం దాడివచ్చినపుడు ప్రజలయొక్కరక్షించుకొనవలెనో తెలుపు విషయాలనుప్రకటించి నగరరక్షకగార్డులను ఏర్పాటు చేయుచున్నారని తెలియవచ్చుచున్నది-

...

౧౫న ఫిబ్రవరినాడు ఉస్మానియాకాలేజీలో కన్నడసంఘవార్షికోత్సవము జరుగును- మైసూరుకన్నడనాయకులగు శ్రీకంఠయ్యగారు ఉపన్యసించుచున్నారు-

హైదరాబాదు ధరలు

౨౭-౪-౧౩౫౧ ఫ

నేడు హైదరాబాదు మార్కెటు మూతపడియున్నది

మతవర్గాల మనసు కలియని ఒడంబడికలు

నిష్ప్రయోజనములని గాంధిమహాత్ముని విమర్శ

గాంధిమహాత్ముడు "మతవర్గాల ఐకమత్యము" అను శీర్షిక క్రింద హరిజన్ పత్రిక యొక్క జనవరి ౨౫ వ తేదీనాటి సంచికలో ఇట్లు వ్రాసినాడు —

"స్వాతంత్ర్యము శాసనపథంలోనిపనివల్లరాదు, కాబట్టి మతవర్గాల ఒడంబడికలు కుదిరినచో మంచిదేయైనను, మనములు కలియనప్పుడు అవి నిరుపయోగములే. అట్లుమనములు కలియనిది దేశములో శాంతియుండదు మనస్సులు కలియనిచో పాకిస్థానమువల్లకూడ శాంతికలుగదు. ప్రత్యేక నియోజకవర్గవిధానము మనసులను కలియకుండ చేసినది. ఒకరిపైనొకరికి నమ్మకములేదు. ఒకరి అవసరములు ఇంకొకరికి ప్రతికూలములు అను భావముతో ఆవిధానము పుట్టియుండెను. ఆవిధానము కల్పించిన భేదములు అట్లనే నిలచియుండి పోయినవి అవిశ్వాసము నాటుకొనిపోయినది

"ఈదిక్కునుండి బయటికివచ్చుటెట్లు అను నదిప్రశ్న. ఇప్పుడు ముసల్మానులెక్కువగా నుండు నాలుగు రాష్ట్రములనుగురించి మాత్రమే నేనుచెప్పదలచినాను, వాటిలో సహజమైన పాకిస్థానము వది అనగా అక్కడశాశ్వతమైనఅధిక సంఖ్యాకవర్గము అల్పసంఖ్యాకులను పరిపాలించగలదు ఈవిధముగా మతహేతువుతో మనుష్యునినుండి మనుష్యునిచీల్చుట పూర్తిగా తప్పని నాఅభిప్రాయము మతము మార్పుచెందునది ప్రభుత్వమునకు చెల్లించుపన్ను పారిశుద్ధ్యము, పోలీసు, న్యాయము, లేదా ప్రజాసౌకర్యముల ఉపయోగము వీటివిషయములో హిందువులకును ముసల్మానులకును భేదముండదు. భేదమంతయును శాస్త్రానుష్ఠానము విషయములో నుండును. వాటితో ప్రభుత్వమునకెట్టి సంబంధము గానుండదు

"కాంగ్రెసువారలు హిందువులలో హిందువులుగా కలిసిపోకుండా ఉండవలెననిచో ప్రత్యేక నియోజకవర్గపద్ధతిప్రకారము ఉండు శాసన సభలలోను స్థానిక స్వపరిపాలన సంస్థలలోను చేరరాదు, ఈరాష్ట్రములలో ప్రత్యేకనియోజకవర్గములు హిందువులుకోరినందువల్ల హిందువులకు అనుకూలములనుకలంకముతో ఆచరణలోనికివచ్చినట్లెంచవలెను కానికాంగ్రెసుహిందువుకు తన ముసల్మాను సోదరుని యోగక్షేమమునకు భిన్నమైన యోగక్షేమముండియుండరాదు. కాబట్టి ఏనియోజక వర్గాములందు హిందూ ముసల్మానుల యోగక్షేమములు వేర్వేరనియు పరస్పర ప్రతికూలములనియు పొరపాటున ఎంచుచున్నారో అట్టినియోజకవర్గములలోనికి కాంగ్రెసు హిందువు ప్రవేశించరాదు ఈసంస్థలలోనతడు ప్రవేశించినచో, అతడు అధికసంఖ్యాకులను వీడి పోవలెను, అనగా ఏదో ఒక ముసల్మానుపక్షముతో చేరవలెను.

"హిందువులందరినికాంగ్రెసువారలనుగ చేయగలిగియున్నచో, ప్రతిహిందూ సంస్థనుండి లేచిరమ్మని, వాటిలో ముసల్మానుల గౌరవమునుపమ్మి వారలను ఒక్కటిగ చేర్పించెదను, వారలతో మైత్రి కలిగియుండి నిష్కల్మషమైనసేవ చేయుట మాత్రముగా వారలమైపయటనుండిరమ్ము పలుకుబడికలిగి యుండుటకుయత్నింతును ఇదో గమ్మత్తుటిలో ఎవరినిచేర్పించుకొన్నను వారేమియు గులాములేను—ఎంతఎక్కువైనను, చాలకొద్దిమంది మాత్రమే ఆద్యోగములలో చేరుదురు. మానవునికి సహజముగకల గౌరవమును, హక్కులను తెలిసికొని వాటిని ఆచరణయందుండునట్లు చేయుపద్ధతి తెలిసినవారలను ఈఉద్యోగులు కోరుదురనుకొనుట మూఢవిశ్వాసము, అధమపక్షము మాముసల్మానులు రాష్ట్రములలోనైనను అత్యధికసంఖ్యాకులకు కాంగ్రెసువారలు హిందువులు కాబట్టి వారలఅహింసాబలమును, నిష్కల్మషభావమును, వారల సంపూర్ణ మతపక్షపాత కల్మష రాహిత్యమును, తమముసల్మానుసోదరులు పరిపాలనకులోబడియుండుటకుగల తమసామర్థ్యమును ప్రదర్శించుటకు వారలకు అసాధారణమైనఅవకాశము లభించియున్నది వారలిది అలుకతోచేయరాదు నిజమైన జాతీయవాదులగను ముసల్మానుల మిత్రులుగను చేయవలెను—బహుశా వారలు బయట చేయు దినసో హిందూహితములను మరింతమేలుగా రక్షింపగలుగుదురు— ఎందుకనగా కాంగ్రెసుహిందువు ఇతరమతముల వారలకుకూడ సమానముగ ప్రతినిధినని చెప్పుకొనటవల్ల అతని హిందూత్వము ఏమాత్రముతగ్గిపోదు—ఎందుకనగా, ప్రభుత్వమునకు సంబంధించినంతమటుకు, దాని సేవభిన్న భిన్నమతముల వారల సేవకంటె తక్కువ—అది చేయగలసేవ మతభేదము లేనంత అన్ని మతముల వారలకు చెందును కాబట్టి కాంగ్రెసువారలు ఈరాష్ట్రములలో నిష్కల్మషమైనజాతీయతను ప్రదర్శించుటకు అసాధారణమైన అవకాశము కలిగియున్నారు, ఆదేశవకాశములో వారు సరియైనమార్గము తెలిసినచో తమ అధికసంఖ్యాకులవలన భయపడవలసినపనియేమియులేదని ఇతర అల్పసంఖ్యాకులకు చూపించగలుగుదురు

"అధికసంఖ్యాకులు, అల్పసంఖ్యాకులు అను గందరగోళము నుండి మనము భయపడవలెను ప్రభుత్వము నకు సంబంధించినంత మట్టుకు పార్సీలక్షేమము, హిందువుయొక్కగాని ముసల్మానుని యొక్కగాని క్షేమమునకుభిన్నముగా ఎందుకుండవలెను దాదాభాయి, ఫిరోజిషా గారలు పటిష్ఠులైయుండి నప్పుడు కాంగ్రెసువారివల్లగాని అభిమానమువల్లగాని గాక, తమయథార్థమైన తెలివివల్ల కాంగ్రెసును పాలించియుండలేదా? వారల పాలనవల్ల హిందువులయొక్కగాని, ముసల్మానులయొక్కగాని క్షేమమునకు భంగముకలిగియుండెనా! వీరలయోగక్షేమమున్నదుగాని కాంగ్రెసు వేదికపై పరస్పరవిరుద్ధమైయుండెనా? కాంగ్రెసు యాదృచ్ఛిక రాజ్యముగాదా!

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

నోటీసు

హైద్రాబాదు యూ పి జే స్టేషనునుండి రైలు, మరియు రోడ్డుకలిపి ఇచ్చుచుండెడు రిటర్ను టిక్కెట్లు ఒకటవమార్చి 1942 నుండి మునుపటివలె ఇవ్వబడవు. అయితే ప్రస్తుతము హైద్రాబాదు డి జే, సికింద్రాబాదు స్టేషనులనుండి సైటికెట్లు ఇవ్వబడును.

చీఫ్ కమర్షియల్ మేనేజరు.

హైద్రాబాదు స్టేటుబ్యాంకు

వాటా 1 కి రు 100 ల వంతున పంపిణీ

నాణెముల చలామణిని సరియైన పద్ధతిలో ఉంచుచుండుటకు అది విపరీతముగు హెచ్చుతగ్గులకు గురికాకుండ భద్రముగానుండునట్లు కాపాడుటకు ఈరాష్ట్రమందును వెలుపలకు డబ్బుచెల్లించుట సులభముగా నుండునట్లు చేయుటకు, దేశముయొక్క ఆర్థికజీవనమునకు కావలసిన ఋణమును లభింపజేయుటకు మ. ఘ వ. నిజాం రాష్ట్రములో వ్యవసాయము, వాణిజ్యము, పరిశ్రమలను వృద్ధియగునట్లు ప్రోత్సాహించుటకు, హైద్రాబాదుస్టేటుబ్యాంకు ఏర్పాటుచేయబడినది

1350 ఫసలీలో చేయబడిన నెం. 19వ హైద్రాబాదు స్టేటుబెంకు శాసనములోని ఏర్పాటుల ప్రకారము వాటాలు జారీ చేయబడినవి.

అనుమతించిన మూలధనము రు. 1,50,00,000.

ఇందులో మొత్తం **1,50,000** వాటాలు ఒక్కొక్కటి రు. **100**

ఇపుడు ఒక్కొక్కటి రు. **100** లచొప్పున **75,000** వాటాలను జారీ చేయనైనది.

పై మూలధనములో రు 38, 25,000 విలువగల 38, 250 వాటాలు మ-ఘ-వ నిజాంప్రభుత్వము వారికి ఇవ్వబడినవి- తక్కిన రు 36, 75000 విలువగల 36, 750 వాటాలును ప్రజలకై జారీచేసినాము- ప్రజలకై జారీచేసిన వాటాలును ఈక్రింది విధముగా చెల్లింపవలసి యుండును-

దరఖాస్తుతో వాటా 1 కి రు 25 లు

వాటాలొసగిన తరువాత వాటా 1 కి రు 75 లు

ఈబెంకుయొక్క అన్నివాటాలమీదను సంవత్సరమొకటికి నూటికి రు 3 చొప్పున కనీసపు లాభముచెల్లించబడును- ఇట్టిది ప్రభుత్వము వారు స్థిరముగా గ్యారంటీచేసినారు- వాటాలు1 ఖుర్దాదు 1351 ఫ- (6 ఏప్రియల్ 1942) నాడు మొదలుకొని లాభములను పొందుటకు అర్హములగును.

4 ఇస్ఫందార్ 1351 (5 ఫిబ్రవరి1942) నాటివరకు దరఖాస్తులను తీసికొందుము ఒక్కొక్కరినుండి ఒక దరఖాస్తుకంటె యెక్కువ తీసికొనము రు20,000ల విలువగల 200 ల వాటాలకంటె ఎక్కువ యేఒక్కరికిగాని లేక జాయింటు గాగానిఇవ్వబడవు దరఖాస్తులలో కోరబడినవాటాల విలువ ప్రజలకై జారీచేయబడు మొత్తం వాటాలకంటె ఎక్కువగాఉన్నచో ఒక్కొక్క దరఖాస్తులో ఎన్నెన్ని వాటాలు కోరబడినవో ఆలెక్కన పంపకముచేయబడును. దరఖాస్తులను టప్పాద్వారాకూడ పంపవచ్చును కాని అవసరమయిన సొమ్ముతోగూడా పంపవలెను-

మ. ఘ. వ. నిజాంరాష్ట్రప్రధానఖజానావద్దగాని లేకప్రజిల్లాలోని ఖజానావద్దగాని లేక ఇంపీరియల్ బెంక్ ఆఫ్ ఇండియాయొక్కశాఖవద్దగాని సెంట్రల్ బెంకు ఆఫ్ ఇండియా వద్దగాని లేక జి. రఘునాథమల్ బ్యాంకరు వద్దగాని ఈ రాష్ట్రపు నాణ్యెములో దరఖాస్తులుతీసికొనబడును·

ఆయుర్వేద వైద్యులకు గాంధిమహాత్ముని సలహా

కాశీలో వారి కార్యక్రమము

కాశీహిందూవిద్యాపీఠమందు జనవరి ౨౧వ తేదిన గాంధిమహాత్ముడు ఆయుర్వేదకళాశాలాభవనానికి శంకుస్థాపనోత్సవము జరిపినారు. ఆ సందర్భములో ఉపన్యసించుచు గాంధిగారు ఉపాధ్యాయులును విద్యార్థులును శాస్త్రదృష్టితో ఆయుర్వేదమును అభ్యసించవలెననియు, ఈ కళాశాలలో ఆయుర్వేదవైద్యవిధానము నేర్చుకొన్న విద్యార్థులు గ్రామాలు చేరకొని గ్రామస్థులను పీడించకూడదనియు సూచించిరి.

శంకుస్థాపన సందర్భములో మొదట మహాత్ముడు ఈ ఆయుర్వేదకళాశాల నిర్మాణానికి విరాళమునిచ్చిన దర్భాంగ మహారాజా గారితో చమత్కారముగా మాట్లాడుచు ఈ కళాశాలలో విద్య నేర్చుకున్న విద్యార్థి ఎవ్వడును దర్భాంగజిల్లాలో చేరకొనకూడదనియు, ఏవడైనను అట్లు ఆ జిల్లా చేరుకొన్నచో అక్కడ తాను సత్యాగ్రహము చేయవలసివచ్చుననియు తెలిపిరి. దర్భాంగ మహారాజా గారి భార్య మహారాణి కామేశ్వరిప్రియ దేవి మరణించినందున ఆమె సంస్మరణనిమిత్తము ఆమె పేరట ఈ ఆయుర్వేదకళాశాల నిర్మాణము జరుగుచున్నదనిరి.

మహారాణి కేవలం పన్నెండేళ్ళ బాలిక. ఆమె జీవించియున్నప్పుడు దర్భాంగ మహారాజా ఆయుర్వేదవైద్యవిధానాభివృద్ధినిమిత్తము ఏర్పాటు జరుగవలెననియు తరఫీదు పొందిన వైద్యులు గ్రామప్రజల బాధలు నివారించుటకు పాటుపడవలెననియు భర్తను కోరెనట. కనుక నేటి దర్భాంగ మహారాజా గారు భార్యకిచ్చిన వాగ్దానమును సఫలం చేసి, ఆయుర్వేదకళాశాల నిర్మాణానికి దాని పోషణకున్ను ఏర్పాటు చేసినట్లు మహాత్ముడు తెలిపినారు.

ప్రభుత్వసహాయము లభించుటలేదని వైద్యులు ఫిర్యాదుచేయుట బాగులేదని వారు విమర్శించిరి. “భగవంతుడు శ్రద్ధతో పనిచేయువారికి అన్నం లభించుమార్గము చూపును నా యాభైఏండ్ల అనుభవమునుబట్టి ఈమాట చెప్పుచున్నాను” అనిరి. గాంధీజీ తాము కొంతకాలము ఆయుర్వేదవైద్యరంగములో జరిపినకృషిని వర్ణించుచు ఆ వైద్యవిధానము క్రమముగా ఎట్లు క్షీణదశకు వచ్చెనదో సూచించిరి. తిరిగి భారతీయ ఆయుర్వేదానికి ఉన్నతదశ పట్టవలెనని గాంధిగారు తెలిపిరి. ఇందుకు వైద్యులు అజ్ఞానము పోగొట్టుకుని, ఆయుర్వేదమును మించిన ధర్మము మరొకటిలేదని దృఢముగా విశ్వసించవలెననిరి.

౨౨వ తేది నేటి ఉదయము గాంధీమహాత్ముడు మహాదేవదేశాయి, భిక్కు ఆనంద, ప్రొఫెసర్ ఆల్టేకర్ గార్లు సారానాథ్ కు వెళ్ళిరి. మూలగంధకుటివిహారము వద్ద ప్రొఫెసర్ ధర్మానంద కోసాంబి, బాగాల్ కిశోర్ బిర్లా, విమలానంద [విహారకార్యదర్శి] మొదలయినవారు గాంధీగారికి స్వాగత మొసగినారు. అప్పుడు గాంధీగారు బుద్ధుని అస్థికలపై పుష్పము అర్పించిరి.

రు. ౫౭౦౦ ల సంచి బహుమానం

గాంధిమహాత్మునికి కాశీవిద్యార్థులును ఉపాధ్యాయులునుచేరి రు ౫౭౦౦ రొక్కముగల సంచిని బహూకరించినారు. ఆనాటిరాత్రి గాంధీగారు మహిళాకళాశాలవసతిగృహమును దర్శించినప్పుడు గ్రామస్థులు ప్రత్యేకముగా తయారుచేసిన ఖాదీశాలువను బహూకరించిరి. ఆశాలువను వెంటనే వేలము వేయగా రు ౨౦౦లకు అది విక్రయమైనది. గాంధిగారికి రెండుబిందెలను, బంగారుగాజులను బహూకరించినారు. వాటిని మహాత్ముడు విచిత్రనారాయణశర్మగారికి అందజేసి వాటిని అమ్మగావచ్చిన సొమ్ముతో ఖాదీప్రచారము జరుపవలెనని కోరినారు. కొంతమంది విద్యార్థినులు గాంధీగారి చిత్రపటాలు చేయించుకొని వెలబంగారు గాజులను బహూకరించినారు.

మహాత్ముడు ౨౩వ తేదిన ఉదయాహారముచేసుకొని అక్కడనుండి భవనంలో రెండుగంటలుండి తర్వాత వర్ధాకు బయలుదేరిపోయిరి. రైలుస్టేషనుకు కొంతమంది నడచిపోయిరి.

హాంగుకాంగు పతన కారణము

జనవరి ౨౦వ తేదిన బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభలో చర్చిలుగారు ఇట్లు చెప్పిరి: “యుద్ధనౌకలసంఖ్యను ఒక పరిమితిలో నుంచవలెనని వాషింగ్టనునగరములో చేసికొన్న సంధి ౧౯౩౬ డిసెంబరులో రద్దయినది. ఆనాటివరకుకూడ బ్రిటిషువారు హాంగుకాంగులో క్రొత్తదుర్గముల నిర్మాణము చేయరాదను షరతు ఉండవలసివచ్చినది” అందుపై ఒక సభ్యుడు మరిదానిని రక్షించుటకై బ్రిటిషుసేన అంతగా ఎందుకుపోరాడవలెనని అడుగగా, చర్చిలుగారు బ్రిటిషు ప్రదేశములను ఉన్నసేనలతో శక్తికొలది నిలుపుకొనయత్నించుట బ్రిటిషుప్రభుత్వవిధానమనిరి. ఇప్పుడు హాంగుకాంగులో ఉండే ౧౦ లక్షలమందికి పైబడిన చైనీయులను జపానువారు అక్కడినుండి వెళ్లగొట్టుచున్నారట.

మలయాకు విమానాల అవసరము

మలయాకు బ్రిటిషువారు చాలినన్ని విమానాలు అనుపంపించలేదని ఆస్ట్రేలియాలో ఒకపత్రికయందు పూర్వమే విమర్శవచ్చినట్లు లండనునుండి వెలువడు “ఈవినింగుస్టాండర్డు” అను పత్రికయొక్క సిడ్నీవిలేఖరి ఆపత్రికకు తెల్పినసంగతి ఆపత్రికలో జనవరి ౨౧వ తేదిన ప్రకటితమైనది.

ఆస్ట్రేలియాలో “సిడ్నీ డెయిలీమిర్రర్” అను పత్రికలో ఇట్లు వ్రాయబడినదట, “మలయాకు అవసరమైనవిమానములు మలయాకువచ్చి చేరవు. చర్చిల్ గారి వాష్టింగ్టనులో బ్రిటిషుసంబంధశాఖ రక్షణకు యత్నించుచుండగా బ్రిటను నిలబడియుండగా జర్మనీ, ఇటలీ, జపానులపైయుద్ధము జరుగుచున్నందున బ్రిటిషువైఖరి ఆస్ట్రేలియా జపానీయులచే ఆక్రమించబడినచో, ఆస్ట్రేలియావారికి మనశ్శాంతి కలిగించజాలదు”

K ban ascns

మిత్రమండలి, శత్రుమండలి
బలాబలములు

బ్రిటిషుమిత్రమండలిలోని రాజ్యాల భూసేనా బలములీదిగువ తెలుపబడుచున్నవి

బ్రిటను	౨౫౦౦౦౦౦ మంది
అమెరికా సంయుక్తరాజ్యము	౧౫౦౦౦౦౦ మంది
రష్యా	౯౦౦౦౦౦౦ మంది
నెదర్లాండులు	౨౫౦౦౦౦ మంది
చైనా	౧౫౦౦౦౦౦౦ మంది

ఇందులో మొదటి మూడురాజ్యాల సైనికులకు సమగ్రముగ ఆయుధములున్నవి. దచ్చివారి ఈస్టిండీసు దీవులలో చాలామందికి ఆత్మరక్షణకు చాలినంతటి యుద్ధపరికరమున్నది. చైనాలో వారికి కావలసినటువంటి విధ్వంసకములైన ఫిరంగులును, స్టైటు దుబికూరాలును, చిన్న ఆయుధములును వారలే తయారుచేసికొనగలరు. కాని బరువు తుపాకులు ఫిరంగులను దడలేడి విమానములు ఇతరులనుండి తెప్పించుకొనవలసియున్నారు. బ్రిటనులో మరి రెండు ౧౫౦౦౦౦౦మంది సైనికులను అమెరికాలో మరొక ౫౦౦౦౦౦౦ మందిని సిద్ధపరచగలరు. రష్యాలో ౪౦౦౦౦౦౦మంది దీర్ఘపురుషులను యుద్ధము శిక్షణ చేయుచున్నారు. చైనాలో ఎంత మందినయినను క్రొత్తగా సేనకు చేర్చవచ్చును. దానికి మితిలేదు.

ఇక బ్రిటిషుసామ్రాజ్యములో సేనకు దిక్కగల వారలెక్కయున్నవి. భారతదేశంలో ఇప్పుడే పదిలక్షలమందికంటె ఎక్కువ నగుచున్నారు. మధ్య ప్రాచ్యప్రాంతమున మరొక పదిలక్షలమంది, దక్షిణసామ్రాజ్యభాగములందంతటను ఒక పదిలక్షలమంది యున్నారు.

జర్మనీకి ఇప్పుడుమిగిలియున్న సైనికుల సంఖ్య ౭౦౦౦౦౦౦మంది. ఇటలీకి మిగిలియున్నవారలు ౧౦౦౦౦౦౦మంది

ఇక విమానాల బలముసంగతి. బ్రిటను, అమెరికా, రష్యాలవిమానబలము కలిసినచో ఇప్పుడు యుద్ధరంగాలలో ఇటాలియు జర్మనీయు విమానబలముకంటె వీరలకిజర్మ్యవిమానబలము మొత్తముకంటె ఎక్కువదేయగును. అసలు నిజమైనలెక్కల విమానలబలముఅమ్మకముగానున్నవి. కాని మిత్రమండలివారి అన్నిరకముల విమానాలుకలిసి ౩౦౦౦౦ వుండవచ్చును. జర్మనులకు ౪౦౦౦౦ విమానాలు ఇటాలియులకు ౬౦౦౦ విమానాలు జపానీయులకు ౯౦౦౦ విమానాలు ఉండునని తలచుచున్నారు.

మిత్రమండలివారిలో వాళ్లందరు చైనాకుఎంత విమానబలమో తెలియదు. కానిరెండేదేశంకంటె ఎక్కువగా అమెరికావిమానాలు ఆదేశమునకు పోవుచున్నవి. దచ్చివారి ఈస్టిండీసు రాజ్యంకి ౧౦౦౦విమానాలుండవచ్చును. బ్రిటను, అమెరికా, రష్యాలలో నెలనెలకు నిర్మితములగుచున్న విమానాలన్నిటిమొత్తముసంఖ్య ౫౫౦౦ ఉండును.

ఇక నావికాబలము బ్రిటిషు మిత్రమండలివారిది జర్మనీఇటలీ జపానులదానికంటె చాలఎక్కువగ నుండును

బ్రిటనుకు ౧౪ కాపిటల్ నౌకలు ౯ విమానవాహకనౌకలు, ౩౯ అన్నిరకాల క్రూయిజరు నౌకలు ౨౫౦ డిస్ట్రాయరులు బహుశాగం మొదలు ౧౦౦ వరకు జలాంతర్గాములునున్నవి.

అమెరికాకు ౧౮ కాపిటల్ నౌకలు ౭ విమానవాహకనౌకలు, ౧౯ క్రూయిజర్లు, ౨౧౫ డిస్ట్రాయరులు ౯౦ మొదలు ౧౦౦వరకు జలాంతర్గాములును ఉన్నవి.

రష్యాకు ౩ కాపిటల్ నౌకలు ౧౦ క్రూయిజర్లు ౭౦ మొదలు ౯౦ వరకు డిస్ట్రాయరులు ౨౫౦ జలాంతర్గాములును ఉన్నవి

దచ్చివారిఈస్టిండీస్ రాజ్యానికి 3 క్రూయిజరులు, ౧౨ డిస్ట్రాయరులు ౨౦ జలాంతర్గాములు ఉన్నవి

జర్మనీకి (వేస్టుకద్ద పట్టణంలో చిక్కుకొని పోయినవిడలుగాక) ౧ కాపిటల్ నౌక, ౨ విమానవాహక నౌకలు, ౧౨లేక ౧౪ క్రూయిజర్లు, ౪౦ మొదలు౫౦వరకు డిస్ట్రాయరులు, ౨౫౦ జలాంతర్గాములును ఉండును.

ఇటలీకి ౫ కాపిటల్ నౌకలు, ౧౯ లేక ౨౧ క్రూయిజర్లు ౪౦ మొదలు౫౦వరకు డిస్ట్రాయరులు, ౪౦ మొదలు ౫౦ వరకు జలాంతర్గాములును ఉండవచ్చును.

జపానుకు ౧౧ కాపిటల్ నౌకలు ౩ పాకెట్ యుద్ధ నౌకలు, ౯ విమానవాహకనౌకలు, ౩౭ క్రూయిజరులు, ౧౧౦ డిస్ట్రాయరులు ౭౦ జలాంతర్గాములును ఉండును.

కొంతలెక్కలు బహుశాఅను ఊహాలెక్కలయే

భారతదేశసంపద

భారతదేశమందు మదరాసు రాష్ట్రములో తిరుచినాపల్లిజిల్లాలో ౨౦౦ ఆమడల గోతులలోపల ౯౦౦౦౦౦౦ టన్నుల ఫాస్ఫేటు ఉన్నది. బీహారు రాష్ట్రములో సింగ్‌భూంజిల్లాలో ౩౦౦౦౦౦౦ టన్నులకుమించిన ఫాస్ఫేటు ఉన్నది.

భారతదేశమింతవరకు విదేశములనుండి పనిముట్లుకులను ఎక్కువగా తెప్పించుచుండెను. నేరామాములో అటవీశాఖవారి పరిశోధనాలయములో పరిశోధనవల్ల సంయుక్తరాష్ట్రము, మధ్యరాష్ట్రము గ్వాలియరు, రాజపుటానాను అనుకొని యున్న పరికొన్నిజిల్లాలు వీటిలోదొరకు కర్రలను ఒకదిక్కు చెట్టుకొయ్య ప్రపంచములోకెల్ల చాలా తినమైనకొయ్యయని తేలినది.

యుద్ధమువల్ల భారతదేశంలో మిల్లుపరిశ్రమ రెండుగారేతిమగ్గ పరిశ్రమకూడ వృద్ధికివచ్చినది. ఇంతవరకు దాదాపు రూ ౪ ౦౦౦౦ మొదలుకొని రూ ౩౫౦౦౦౦౦వరకు విలువగల కంబళ్లు ౧౦౦౦౦౦౦ లకంటెఎక్కువ ఈదేశమునుండి సేనలకై తెప్పించుకొనబడినవి.

గ్రామములలో విద్యుత్తునువాడుకచేయుటకై బొంబాయి ప్రభుత్వమువారు ౧౯౩౯లో మంజూరుచేసిన ధట్ ఖర్ హైడ్రోయలెక్ట్రిక్ ప్రణాళిక ఇప్పుడుఆచరణలోనికివచ్చినది వ్యవసాయానికి నీరుతోడుటకు, దీపాలు వెలిగించుటకు ఈ విద్యుచ్ఛక్తిఉపయోగించబడుచున్నది. ఈ ప్రయత్నము లాభకరముగానే కనిపించుచున్నది.

౧౯౩౯ సెప్టెంబరులో భారతదేశము అన్నిరకాల సైనికశాఖబండ్లు ౩౦౦ ఉండెను. అది మొదలు అన్నిరకాల సైనికశాఖబండ్లు ౩౪౦ లు ఇక్కడ ఉపయోగానికి గానిలేక ఇతర దేశాలకు పంపుటకు గాని స్వీకరించబడినవి.

యుద్ధారంభకాలమున అన్నిరకగతులసైనికులు ౨౩౪౦౦౦ మందియుండిరి ౧౯౪౧ సెప్టెంబరులో అనగా ఒకసంవత్సరములో ౬౦౦౦౦౦మంది అయిరి. భారతదేశమునుండి వెలుపలిస్థానములకు, తూర్పు ఇరానులమీదుగా రష్యాకు సామగ్రి పంపుచేయుటకొక మార్గము తేరుచుచున్నారు, ఈ కాటపనిలో ౫౦౦౦ మందికంటె ఎక్కువపనివారు పనిచేయుచున్నారు.

భారతదేశములో రైల్వేవారలు అందరును కలిసి పనిచేయువారిమంది పనివారలు ఈదేశములో మరేసంస్థకును లేరు, ౧౯౩౯-౪౦ సంవత్సరములో జాపవిషాదయ ఖ్య ౭౦౦౦౦ మంది,

౧౯౪౦-౪౧ సంవత్సరములో భారతప్రభుత్వపుఆదాయము రూ౧౦౫కోట్ల ౨౫లక్షలు ఖర్చురూ౧౧౫కోట్లు ఈఖర్చులో రూ౭౩కోట్ల ౭౫లక్షలు సైనికవ్యయము

కొన్ని యుద్ధపరికరముల ధరలు

ఉక్కు శిరస్త్రాణము ఒక్కొక్కటికి	రు	౫/౧౩
రైఫిలు	"	౭౪
పిస్తోలు	"	౭౨
కత్తి	"	౪/౩
రైఫిలు మరుపూతుకులకు ౧౦౦౦ రౌండ్లు ౧ కి		రు౭౫
టాంకువిధ్వంసకములైన తుపాకులతోటాలు కవచశేదకము ఒక్కొక్కటికి	రు	౧౪/
టాంకువిధ్వంసకమైన రైఫిలులకు ఒక్కొక్కటి		౧౪ అణాలు
టాంకువిధ్వంసకములైన మందుగుండు ఒక్కొక్కటి		రు-౧౧
నైవాకులు	ఒక్కొక్కటి	రు౧౦౫
గ్రనేడు ఒక్కొక్కటి		రూ ౪-౧౨
మర్గాని చేత్తుపాకి ఒక్కొక్కటి		రూ ౧౨౨

మలయా యుద్ధవిమర్శలు

మలయాలో బ్రిటిషువారిపనితీరును విమర్శించుట ఎక్కువగావచ్చుచున్నది. ఇ-షీ స్వెల్ అనుపార్లమెంటుసభ్యుడు జనవరి ౧౭ వ తేదిన మాంచెస్టరులో ఒకచోట ఉపన్యసించుచు "మనకండ్లయెదుట బ్రిటిషుసామ్రాజ్యము విచ్ఛిన్నముకుచుండగా మనము చూచుచున్నాము. అయినను ఇందుకుబాధ్యతగలవారలు అధికారములో ఉన్నారు ఇంతకంటె సిగ్గుచేటైన కపట్నానియమనము చెప్పలేకుండఉన్నాము" ... ... మనసేనలు ఆప్రదేశాలయందును ఏకకాలమున సమానబలముకలిగియుండవలెనుగదాయని సమాధానము చెప్పుచున్నారు. అసలుదాన్నిదకుక్క మనగా అదినిజముగా ఎక్కడగాని ఒకచోటకలిగి యుండలేదు" బ్రిటిషుపార్లమెంటు లార్డ్సు సభలో లార్డుస్ట్రాబోల్గిగారు ప్రభుత్వమువారికి ఈ క్రిందిప్రశ్న వేయదలచినారట "మలయారక్షణకై చైనీయసేనలను ఇచ్చెదమని చియాంగ్ కైషేక్‌గారుచెప్పినను దానిఅంగీకరించవట్లు చైనీస్ వార్తాపత్రికలలోవచ్చినమాటవినగమనించినారా? మలయాలో సైనికకార్యములకై బ్రిటిషుప్రజలను చైనీయులను భారతీయులను, మలయాజాతీయులనుచేర్చుకొనుటకు ఏమిచేసినారు?" మలయాలో ప్రజాబంధకరిని రైతిక్కుచున్నవు. యుద్ధముల సహాయము ఉపయోగించుట శిక్షనిచ్చియుండినచో ఇప్పటిచిక్కువచ్చెడిదికాదని కొందరనుచున్నారు మలయాలో అడవులలోజరుగుపోరాటమున జపానువారలతో విజయమందుటకు అడవులపరిచయముగల జాతీయులేతగుదురని వారలమాటన,

---

Golkonda Patrika

Volu 16 — No 74 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 29—1—1942

జాగీర్దారైతుల దృష్టిలో

జాగీర్లవ్యవస్థ

హైదరాబాదునగరములో జాగీరుప్రజాసంఘము స్థాపితమైయున్నది. దాని కార్యదర్శిగారు శ్రీకొండా వేంకటరంగారెడ్డిగారు ఇంటిలో హైదరాబాదు ప్రభుత్వమువారు జాగీర్ల కొరకై ఒకనియమావళిని (దస్తూరులఅమల్) చేయుచున్నారు అని యమావళిమూసపసందాకావా మీరేమికోరుదురు అని జాగీర్దారులనే ప్రభుత్వమువారు అడిగినారు జాగీర్దారులు తమపక్షముగా కపటిస్తూ ఉండే హక్కులుచాలనట్లును ఇంకొక క్రొవగా ప్రసాదించండి అని అన్నట్లు ... జాగీర్లను ... ప్రభుత్వమువారికి తెలుపుకొన్నారు, (గో-ప)

జాగీర్లనియమావళితో జాగీర్దారులకున్నంత సంబంధమున్నది ఇంకొకవిధముగా అంటే జాగీర్దారులకన్న రైతులకే అవి ముఖ్యమైనవి ... శ్రీప్రభుత్వమువారు విచారించుచే ...

29 జనవరి 42 ఈరోజే గురువారం

అమృత్

ఈచిత్రములో ప్రఖ్యాత నటీ నటులు

మీనాక్షి

వినాయక్

బాబూరావ్ పెండార్కర్

సినేమా

స్థానికవార్తలు

హైదరాబాదు(దక్కన్) ఫీల్డుమా స్త్రీసేవా సంస్కృతాంధ్రపాఠశాల కార్యదర్శి

యం. నరసింహాఅయ్యంగార్

హూసేన్ దినము

...హూసేన్ దినమును హైద్రాబాదులో చేయుచున్నారు-దానికై బాలురలో మఘుక నిజాంగారీవిధముగా ప్రకటించినారు-

"చందా హూసేన్ దినము—

హైద్రాబాదు ప్రభుత్వం	౨౦౦౦ రూ,	
సర్ఫేఖాసు	,,	౧౦౦౦ ,,
వ లా షాన్ సోదరులు		౧౦౦౦ ,,
ప్రేమూడు పాయిగాలు		౩౦౦౦ ,,
మొత్తము—		౭౦౦౦ ,

అమృత్

ఈగురువరము నాటినుండి నిషాత్ టాకీలో అమృత్ అను కొత్తటాకీ ప్రారంభమగుచున్నది- ఇదినవయుగచిత్రపట సంస్థవారిచే సిద్ధముచేయబడినది. ఇది చాలా ఆకర్షణీయముగా నున్నది. కథ ...

కలియుగ భీమ ప్రొఫెసర్

లక్ష్మీనారాయణ నాయుడుగారు

షోలాపూరులో బలప్రదర్శనపు పోటీ

(స్వ,వి)

హైదరాబాదులో ప్రసిద్ధిగాంచిన ప్రపంచపు ఛాంపియన్ మెడలిస్టు కలియుగ భీమ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ నాయుడుగారిని షోలాపూరులో మేటిబలశాలియగు ప్రొఫెసర్ హరిబాహు కాంబ్లెగారు బలప్రదర్శనకు పోటీచేసినారు- హరిబాహుగారి వయస్సు ౩౦ ఏండ్లు, తూకము ౨౩౦ పౌనులు వీరుఇదివరలో ప్రొఫెసర్ గామాగారిని సవాలు చేసియుండిరి. కాని గామాగారు ఒప్పుకొనలేదు- లక్ష్మీనారాయణ నాయుడుగారి వయస్సు ౫౦, తూకము ౧౩౦ పౌనులు.

ప్రొ॥ లక్ష్మీనారాయణనాయుడుగారు కొన్ని అంశములను ప్రదర్శించెదరు- ప్రొ॥ కాంబ్లెగారు వాటిని తామునూడ చేసి చూపవలసియుండును

ఇందుకుబదులుగా ప్రొ॥ కాంబ్లేగారు చేసిచూపెడు బలప్రదర్శనములను ప్రొ॥ లక్ష్మీనారాయణ నాయుడుగారు చేసిచూపెదరు- మొత్తము పిరిదివారి బలప్రదర్శనాంశము లున్నవి

దీనివల్ల వచ్చిన ఆదాయమును షోలాపూరు సివిల్ హాస్పిటలుకు ఇచ్చుటకు ప్రొ॥ లక్ష్మీనారాయణ నాయుడుగారు సంతోషముతో ఒప్పుకొనినారు ...

నిర్మాణకార్యక్రమము ప్రభుత్వవిరుద్ధముకాదు

గాంధిమహాత్ముని విమర్శ

"నిర్మాణకార్యక్రమము సాగించుటచేత కాంగ్రెసుకు ప్రభుత్వానికిని సంఘర్షణయేర్పడునా? ..."

సూర్యాపేట గ్రంథాలయము

(ఓ-వి)

సూర్యాపేట, ౨౧-౮-౫౧ ఫ

పైగ్రంథాలయకార్యనిర్వాహకవర్గసభ నేడు సమావేశమై యీక్రింది తీర్మానములనుచేసెను

౧. పెక్కు-కాలము ఈగ్రంథాలయకార్యదర్శులుగాపనిచేసి దానిఅభివృద్ధికై కృషించిప్రస్తుతము వ్యాధిగ్రస్తులుగానున్న శ్రీ ... వాది వెంకట నర్సయ్యగారికి త్వరితముగా ఆరోగ్యమునుచేకూర్చుటకు పరమేశ్వరుని ఒక ప్రార్థన ఒక తీర్మానము. ౨-గ్రంథాలయరజతోత్సవమును ప్రస్తుత ప్రాపంచిక ఆర్థికదుస్థితినిబట్టి వచ్చేసంవత్సరమునకు అపునట్లుమరొక దానిలోను,౩-నూతనభవననిర్మాణవిషయమై వాగ్దానమిచ్చిన మ-రా-శ్రీ జన్నారెడ్డిలక్ష్మీనర్సింహారెడ్డి(ఎర్రపహాడు) దేశముఖుగారలతో సంప్రదించుటకుగాను శ్రీయుతులు వెంకటకృష్ణయ్య(వకీలు) అమృతరెడ్డి (వకీలు) ...

డెన్మార్కు

కడపటివార్తలు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L